




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

బుధవారం 10 సెప్టెంబరు 2025 పేజీలు 8


- సుజాతనగర్ వెనుక 16 ఎకరాలు విలువైన భూమి
- కోట్లు విలువ చేసే భూమి చుట్టూ వివాద కంచె
- పూర్వీకుల భూమి కోసం ఇరువర్గాలు బిగ్ ఫైట్
- కోర్టుకెక్కిన భూమి వివాదం, 1979 నుంచి కోర్టు కేసుల్లో హక్కుదారులు
- ఇప్పటికీ కొనసాగుతున్న భూ పేచీలు, భూసమస్యలు
- ప్లాట్లు వేసి అమ్మకాలు, వివాదాల్లోకి కొనుగోలు దారులు

# భూ మాయాజాలం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విలువైన భూమి కోసం ఇరువర్గాలు బిగ్‌ఫైట్ చేస్తున్నారు. పూర్వీకుల భూ ఆస్తిని సొంతం చేసుకునేందుకు వారి వారసత్వాలు న్యాయం పోరాటానికి దిగారు. కోట్లు విలువైన భూమి కోర్టుకెక్కడంతో అప్పటికే భూములను కొన్న కొనుగోలుదారుల పరిస్థితి ఆయోమయంలో పడింది. నగర పరిధిలోని సుజాత నగర్ వెనుక వైపు ఉన్న సుమారు 16 ఎకరాలు భూమి వివాదం ఇప్పుడు తెరపైకి వచ్చింది.

**వివరాల్లోకి వెళితే.....**

సుజాతనగర్ వెనుక ఉన్న విలువైన భూమి అది. సుమారు 16 ఎకరాలు వరకూ ఉంటుంది. దాని హక్కుల కోసం ఇరువర్గాల మధ్య 1979 నుంచీ ఇప్పటి వరకూ కోర్టుల్లో కేసులు నడుస్తూనే ఉన్నాయి. కోర్టులు తీర్పులు రావడం.. తీర్పు వ్యతిరేకంగా ఉందని భావించిన వర్గం మళ్లీ అప్పీలుకు పోవడం వంటివీ కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ కేసులు నడుస్తూనే ఉన్నాయి. అయితే ఈ భూములను హక్కుదారుల్లో ఒకరు వెంచర్లువేసి అమ్మారు. సుమారు 70మందికి పైగా వాటిని ఇళ్లకోసం కొన్నారు. ఇపుడు వీళ్లు కూడా వివాదంలోకి వెళ్లారు. కారణం ఆ భూమిలో పంపకాలు మొదలు హద్దులు నిర్ణయించుకునే విషయం లోనూ సరైన పద్దతిలో జరగలేదు. దీంతో అప్పటి నుంచీ హక్కుదారుల మధ్య ఉన్న వివాదాలు ఇపుడు ఆ భూముల్లో వెంచర్లు వేయగా కొన్న

మిగతా 6లో

## నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు

### వైసిపి కుట్రలు, కుతంత్రాలు ఎప్పటికీ చెల్లవు

### మంత్రి డాక్టర్ శ్రీబాలవీరాంజనేయ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : నీతి నిజాయితీ, విలువలు కలిగిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం నారా చంద్రబాబు నాయుడని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళ వారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నీతి నిజాయితీ, విలువలు కలిగిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం నారా చంద్రబాబు నాయుడు. అలాంటి నేతని సరిగ్గా రెండేళ్ల క్రితం ఇదే రోజున అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది చీకటి రోజు, వైసీపీ పతనానికి నాంది పలికిన రోజు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ దేశ విదేశాల్లోని తెలుగు వారు సైతం ఆయనకి అండగా నిలబడి ఆందోళనలు చేశారు. చంద్రబాబును అక్రమ అరెస్టు చేసి జైల్లో పెట్టినా ప్రజలు ఆయన్ని కడిగిన ముత్యంలా సీఎం సీటులో కూర్చోబెట్టారు. ప్రజల ఆశీర్వాదం ఉన్న సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ కుట్రలు, కుతంత్రాలు ఎప్పటికీ చెల్లవని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.




సూర్య www.suryaa.com PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా 'మోటూరు'



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు నియమి తుల య్యారు. శ్రీనివా సరావు గతంలో గ్రామ పార్టీ అధ్యక్షుడిగా క్లస్టర్ ఇన్చార్జిగా పలు బాధ్యతలు నిర్వహించారు. తనకు ఈ పదవి వచ్చేందుకు కృషిచేసిన వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబుకు మోటూరు పుణ్య శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈయన నియామకం పట్ల భట్టిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ పరుచూరి రమేష్, వెల్లటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, వేమూరు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వేములపల్లి జగన్నాథరావు, పార్టీ నాయకులు ఎంపీ టీసీ వాకా నారాయణ, నూతక్కి దినకర్ బాబు,వి శేషబాబు అభినందించారు.



## ముగిసిన ఉచిత కుట్టు శిక్షణ తరగతులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ హైదరా బాద్ వారి ఆధ్వర్యంలో అద్దేపల్లి లో మూడు నెలల పాటు జరిగిన మహిళా ఉచిత కుట్టు శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిశాయి.శిబిరం నిర్వా హకులు బొలిశెట్టి జయ బాబు మాట్లాడుతూ ఈ శిక్షణ మూడు నెలల పాటు జరిగినవన్నారు.(జూన్ 9నుండి సెప్టెంబర్ 9వరకు)మహిళా సాధికా రత కొరకు ఇటు వంటి శిక్షణా అవసరమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ చీఫ్ మేనేజర్ బొలిశెట్టి జయబాబు అన్నారు.ఇద్దరు పేద మహిళలకు రెండు కుట్టు మిషన్లను ఉచితముగా అందజే శమన్నారు.ఒక వారం రోజుల లో మూడవ శిక్షణా తరగతులు అద్దేపల్లిలో ప్రారంభం చేస్తామన్నారు.శిక్షణ తర గతుల పర్యవేక్షకులు బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని శిక్షణా తరగ తులు జయబాబు ఆర్థిక సహాయముతో జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమం లో బీఎఫ్ఏ ఈ సి.మెంబర్స్ బొలిశెట్టి శ్రీనివాసరావు,వంగర బాబూజీ, పసుపు లేటి శివరామప్రసాద్, ట్రైనర్ బి.నాగమణి మరియు మహిళలు పాల్గొ న్నా రు.శిక్షణా పొందిన మహిళలకు బి.య ఫ్.ఏ.ద్వారా సర్టిఫికెట్స్ అందించారు.



## యూరియా పంపిణీ చేసిన వ్యవసాయ అధికారి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని కూచినపూడి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి సిహెచ్ .విజయరాజు ఈ కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు చేశారు. టిడిపి సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య పాల్గొని మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే యూరియా తీసుకువెళ్లాలని అన్నారు. యూరియా కొరత ఉందని అపోహలు విననాడి అందరికీ యూరియా అందు బాటులో ఉందన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మన మండలానికి యూరియా కొరత లేకుండా చూడాలన్నదే మంత్రి ఉద్దేశం మని చెప్పారు. ఈ సందర్భంగా కూచినపూడి గ్రామంలో టిడిపి నాయకుడు నల్లపాటి ఎల్లయ్య , మరియు కేసన ఎల్లారయ్యా సమక్షంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు యూరియాను పంపిణీ చేశారు. వీఆర్వో వేణు, టిడిపి నాయకులు, వ్యవసాయ సిబ్బందిపాల్గొన్నారు.

## బస్‌స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలి: డిపిటివో

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణ ఎప్పటికపుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలని జిల్లా ప్రజారవాణాధికారిణి సామ్రాజ్యం అన్నారు. బుధవారం ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు అద్దంకి డిపోను తనిఖీ చేయనున్న నేపథ్యంలో ఆమె పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఐస్టేషన్, గ్యారేజి, కార్గో, దుకాణాలు తదితర విభాగాలు అన్నీ తనిఖీ చేశారు. బురదనీరు నిలిచిన చోట తక్షణం చదును చేయించాలని డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావుకు సూచించారు. డిపోకు వచ్చే ఆదాయ వ్యయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు తిప్పాలంటే కొంత సమయం పడుతుందన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులను మాత్రమే తిప్పుతున్నామన్నారు.

# గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరం





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పుల్లలచెరువు గ్రామంలో ఎస్.సి.పాలెంలో సోమవారం పరిసరాల పరిశు భ్రతను మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) మరియదాసు పారిశుధ్య కార్మికులకుతో గ్రామం అంత మురుగు కాలువలో బ్లీచింగ్ చెల్లించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మరియదాసు మాట్లాడుతూ 'గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరమవుతాయి. ఆరోగ్యకరమైన జీవనం సాగించాలంటే ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ గ్రామం-స్వస్థత భారత్ కార్యక్రమంలో అందరూ చురుకుగా పాల్గొనాలి. గ్రామ పరిశుభ్రత కోసం వేసే ఒక్క అడుగు కూడా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యాన్ని అందిస్తుంది" అని అన్నారు. ప్రతి ఇంటి వద్ద చెత్తను తడి, పొడి చెత్తలుగా వేరు చేసి సక్రమంగా పారేయాలని, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత పదార్థాలను వాడాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే పల్లెల్లో మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు రాకుండా అరికట్టవచ్చని తెలిపారు. పరిశు భ్రతను అలవాటు చేసుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమే. పిల్లల ఆరోగ్యం కోసం, పశువుల రక్షణ కోసం కూడా పరిశుభ్రత అత్యవసరం. పరిశు భ్రమైన గ్రామమే అభివృద్ధికి మొదటి మెట్టు'అని అన్నారు. అంతేకాకుండా గ్రామ ప్రజల్లో అవగాహన కల్పిస్తూ శుభ్రంగా ఉంచుదాం -ఆరోగ్యంగా బతుకుదాం' అనే నినాదంతో ఊరంతా ముందుకు అడుగేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బడిపాటి ఓబులేసు, పంచాయితీ సెక్రటరీ ఆత్మ నాయుడు పాల్గొన్నారు.

## ఆడిటర్ నరసింహారావు 83 జయంతి వేడుక





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సమాజానికి పలు సేవలందించి,స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి దేవస్థానంకు స్థలం కేటాయించిన కీ"శే స్వర్గీయ మానెపల్లి నరసింహారావు(ఆడిటర్) చిరస్మరణీయులని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.మంగళవారం ఆడిటర్ గారి 83వ జయంతి ఉత్సవంస్థానిక వాసవి అమ్మవారి దేవస్థానం వద్ద దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ జయ ంతి సందర్భంగా పేదలకు అన్నదానం,మరియు పేద విద్యార్థులకు స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు.దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో జరుగు చున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానెపల్లి లక్ష్మీ సరోజిని,వారి బంధుమిత్రులు పాల్గొ న్నారు. ఉదయం స్వర్గీయ మానెపల్లి నరసిం హారావు,విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం " అన్నదానం మరియు పిల్లలకు స్టేషనరీ వస్తువుల పంపిణీ "నిర్వహించారు.ఈ కార్యక్రమాలను దేవాలయ కమిటీ అధ్యక్షులు తూను గుంట్ల సాయిబాబా,మానేపల్లి కుటుంబీ కులు దేవస్థానం కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య లు,మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కార అవార్డుకు ఎంపికైన 'చెన్నుపల్లి'



అద్దంకి, మేజర్‌న్యూస్: విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కార అవార్డు కు అద్దంకి పట్టణానికి చెందిన చెన్నుపల్లి శ్రీనివాసా చారి ఎంపికయ్యారు. శ్రీ విరాట్ విశ్వ కర్మ విజ్ఞాన ఆధునిక ధార్మిక కళా పరిషత్ మరియు తెలుగు ఇండి యన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహో త్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి విశ్వకర్మ జాతీయ పుర స్కారాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగి నది. ఉమ్మడి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సం ఘానికి విద్య, వైద్యానికి ఎవరు ఇబ్బంది పడకూ డదనే నినాదంతో పనిచేస్తూ గత మూడు సంవ త్సరంల నుండి ఇప్పటివరకు 40 లక్షల వరకు దాతల సహకారంతో అవసరమైన బాధితులకు అందించడమైనది విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షునిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో శ్రీనివాసాచారి చేస్తున్న సేవలను గుర్తించి అద్దంకి వాసి చెన్నుపల్లి శ్రీనివాసాచారికి విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కార అవార్డుకు ఎంపిక చేయడం జరిగినదని కార్యనిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పురస్కారాన్ని తెలంగాణ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈ నెల14 ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీరాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు(9494400158) తెలిపారు.

## ఎమ్మెల్యే ముత్తుముల ఆర్థిక సాయం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మండ్ల బుజ్జి వాల్మీకి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించారు. ఇంటి పెద్దను కోల్పోవటంతో వారి కుటుంబం ఇబ్బందులను పడుతున్న విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మండ్ల బుజ్జి భార్య మండ్ల తిరుమలమ్మకి తన వంతు సహకారంగా రూ.50వేలు అందించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కడియం శేషగిరి (ముండ్లపాడు ఉప సర్పంచ్), వినుకొండ చిన్న(మార్కెట్ యార్డ్ డైరెక్టర్), పాలుగుళ్ళ చిన్న శ్రీనివాస్ రెడ్డి (3వ వార్డ్ కౌన్సెలర్ గిద్దలూరు మున్సిపాలిటీ), తెలుగుదేశం పార్టీ నాయకులు పాలుగుళ్ళ పెద్ద శ్రీనివాస్ రెడ్డి, మరడ దిలీప్ కుమార్, యల్లా అశోక్ కుమార్ పాల్గొన్నారు.



## రూ.30 లక్షల నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐల వరం గ్రామంలో రూ 30 లక్షల నిధులతో పలు డ్రైనేజీ కాలువలను నూతనంగా పనులు ప్రారంభించారు.మండల పరిషత్ నిధులు రూ 30 లక్షలు మంజూరు కావడంతో పనులు ప్రారంభమయ్యాయి.రూ 20 లక్షలతో మెయిన్స్ సెంటర్ నుండి పల్లి చర్చి వరకు,స్థానిక జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల వద్ద నుండి మెయిన్ రోడ్డు వరకు రూ10 లక్షలతో పక్కా నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణం పూర్త యితే గ్రామంలో మురుగు నీటి పారుదల సక్రమంగా ఉంటుందని,దోమల బెడద తప్పిపోతుందని గ్రామస్తులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పక్షవాతంతో మంచం పట్టిన మహిళ

**- ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లబండ బజారు లోని సత్యనారాయణ టాకీస్ సమీపంలో నివాసం ఉంటున్న షేక్ బేగ మునిషా 3 సం..లుగా పక్షవాతంతో మంచం పట్టింది. ఆర్థికంగా చితికిపోయి వైద్య చేయించుకునేందుకు దాతలు అందించే ఆర్థిక సహాయం కోసం ఆమె ఎదురుచూస్తుంది. పక్షవాతంతో పాటు గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్న షేక్ బేగ మునిషా కొన్ని సంవత్సరాలుగా వైద్యం చేయించుకుంటుంది. నెలకు రూ.8 నుంచి 9 వేలు వరకు వైద్యానికి ఖర్చు వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపింది. 12 సం..రాల క్రితం భర్త దూరం అయ్యాడు. ఉన్న ఒక్క కూతురికి కూలినాలు చేసుకొని వివాహం చేసింది. కూతురి ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే కావడంతో ఆమె దిక్కుతోచని స్థితిలో ఒక్కతే మంచంలో అనాధగా మిగిలిపోయింది. ఆమె ఆ బాధను చూసి చుట్టుపక్కల నివసించే ప్రజలు ఆహారం సమయానికి ఆహారం తీసుకువచ్చి ఆమెకు అందిస్తూ ప్రాణాలు నిలుపుతున్నారు. ప్రస్తుతం ఆమెకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం అందటం లేదు. హార్ట్ బీట్ కూడా 30శాతం మాత్రమే ఉందని వైద్యులు తెలిపారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షేక్ బేగ మునిషా దీన గాదను గుర్తించి వైద్యం చేయించుకునేందుకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించాలని షేక్ బేగ మునిషా వేడుకుంటుంది. ఎవరన్నా దాతలు సహాయం చేయాలనుకు ంటే ఫోన్ పే, గూగుల్ పే 9848965153 నెంబర్‌కు తోచిన సహాయాన్ని అందించాలని ఆమె విజ్ఞప్తి చేస్తుంది.

# ఘన వ్యర్థాల నిర్వహణపై విస్తృత అవగాహన పెంచాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలోని ఒంగోలు నగర కార్పోరేషన్‌తో పాటు అన్నీ మునిసిపాలిటీల్లో ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఐటీసీ సంస్థ వెల్-బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కాన్సెప్ట్‌తో చొరవ తీసుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యర్థాల నిర్వహణ, సోర్స్ సేగ్రిగేషన్‌కు సంబంధించి ఐటిసి, ఎజిఎస్ సంస్థల వారు ఒంగోలు నగరంతో పాటు కనిగిరి, మార్కాపురం మునిసిపాలిటీలతో ఎంఓయు చేసుకోగా, ఈ విషయంపై మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు నగర మున్సిపల్ కమీషనర్‌తో పాటు జిల్లాలోని అన్నీ మునిసిపాలిటీల కమీషనర్లతో ఐటిసి, ఎజిఎస్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీసీ సంస్థ ప్రతినిధి సుధారాణి వెల్-బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కాన్సెప్ట్‌తో చేపట్టనున్న వ్యర్థాల నిర్వహణ, సోర్స్ సేగ్రిగేషన్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెల్-బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమం అన్నీ మునిసి పాలిటీల్లో అమలు చేస్తూ దానికి సంబంధించి సమగ్రంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఐటిసి, ఎజిఎస్ సంస్థల వారు వ్యర్థాల నిర్వహణ, సోర్స్ సేగ్రిగేషన్‌కు సంబంధించి రాష్ట్రంలో 30 మునిసిపాలిటీలతో ఎంఓయు చేసుకోవడం జరిగిందని, జిల్లాలో ఇప్పటికే ఒంగోలు నగరంతో పాటు కనిగిరి, మార్కాపురం మునిసిపాలిటీలతో ఎంఓయు చేసుకోవాదం జరిగిందని ఐటిసి ప్రతినిధి సత్య శ్రీనివాస్, జిల్లా కలెక్టర్‌కు వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర రావు, మెప్మా పిడి శ్రీహరి, ఎజిఎస్ సంస్థ ప్రతినిధి అశోక్, సార్డ్స్ ప్రతినిధి సునీల్ కుమార్, నాగేంద్ర, రాజశేఖర్, జిల్లాలోని అన్నీ మునిసిపాలిటీల కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులుగా రావూరి రమేష్ ఏకగ్రీవం



పంగులూరు, మేజర్‌న్యూస్: జె పంగులూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా మంగళవారం ముప్పవరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన తెలుగుదేశంపార్టీ నేతల సమావేశంలో మండల కార్యవర్గాన్ని పార్టీశ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలపార్టీ అధ్యక్షుడిగా రావూరి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా అత్తింటి రవి, కోశాధికారిగా రాగినబోయిన హరికృష్ణలను పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇరిగల అచ్చిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బాచిన సురేష్, రావిపాటి సుజాత, తన్నీరు శ్రీనివాసరావులు, కార్యదర్శులుగా అచ్చిరాజు తోక చిచ్చు, సుజాత కొత్తపల్లి, వాలేరు మేరమ్మ, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం పార్టీ కోసం పాటుపడు తున్న రావూరి రమేష్‌ను మరోసారి మండల పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు రావూరి రమేష్‌ను అభినందించారు.

## ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు తప్పనిసరి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఎనర్జీఎస్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎన్ఆర్‌జిఎస్ ఏపీవో జోష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దావగూడూరు, చింతలపాలెం, వావిలేటిపాడు గ్రామాలలో ప్రతి ఇంటింటికి వెళ్లి ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు, వీటికి గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, సర్పంచ్ సహకరించాలన్నారు. ఇంకుడు గుంటల వల్ల ఉపయోగాలు గురించి కూడా ఈ సందర్భంగా అవగాహన కల్పించినట్టు ఇన్చార్జ్ ఎంపీడీవో ఎంవి నరసింహ రమణమూర్తి తెలిపారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చీమకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో తనఖీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రకాశం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ కే.విజయ మరియు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎన్ఫోర్స్మెంట్ ఏ.జనార్ధన్ మంగళవారం స్టేషనును ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్లోని పలు రికార్డ్స్ పరిశీలించారు. పెండింగ్ కేసులు, సీజెడ్ వెహికల్స్ క్లియర్ చేయవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. అనంతరం చీమకుర్తి పట్టణంలోని మద్యం షాపులు యందు ఎం. ఆర్. పి ధరలు తనిఖీ చేయడం జరిగింది. ఎం.ఆర్.పి ధరలకు మాత్రమే మద్యం అమ్మకాలు జరపాలి అని ఆదేశాలు ఇవ్వడమైనది మరియు మద్యం ఎమ్మార్పీ ధర ఉల్లంఘన చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసు కోబడునని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్.ఐ.నగేష్, సిబ్బంది ఉన్నారు.

## పాలకులారా మండలాభివృద్ధిపై దృష్టి సారించండి

- మండల సిపిఐ నాయకులు -




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత త్రిపురాంతకం మండలంలోని 24 గ్రామపంచాయతీలలో ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమాన్ని అందించారు కానీ అధికార పార్టీ పాలకులుఅభివృద్ధి పై కూడా సృష్టించారించాలని మండల సిపిఐ నాయకులు సూచించారు. మండల కేంద్రమైన సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో రహదారుల దుస్థితి దయనీయంగా ఉందని అందుకు రహదారుల సక్రమంగా లేని గ్రామాలను ఎంపిక చేసిఅవసరమైన నిధులు మంజూరు చేయించి రహదారుల నిర్మాణం చేసి ప్రజలకు తమ సౌకర్యాలు కల్పించాలని సిపిఐ నాయకులు కోరారు ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ఉచిత బస్సు సౌకర్యం విద్యార్థులకు తల్లికి వందనం లాంటి పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు కానీ మండలం అభివృద్ధికి నోచుకోక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఈ విషయంపై ఈ ప్రాంత పాలకులు దృష్టి సారించి మండలానికి అవసరమైన నిధులు ఇచ్చించి అభివృద్ధి పనులు చేపట్టాలని సిపిఐ నాయకులు కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు డి.శ్రీనివాస్, ఎర్రగొండపాలెం మండల కార్యదర్శి బి.రామయ్య, త్రిపురాంతకం సిపిఐ కార్యదర్శి పార్టీ నాయకులు రమణయ్య, వలి, యామర్తి త్రిపురాంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

## బంతి తోటపై రైతులకు అవగాహన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: బంతి తోటల్లో ఎరువుల యాజమాన్యం, తెగులు యాజమాన్యంపైన ఉద్యానశాఖ అధికారి సంధ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం మండలపరిధిలోని పాలేటిపాడు తూమాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను యూరియా వాడకం పైన అవగాహన కల్పించారు. యూరియాను తక్కువ మొత్తంలో మట్టి పరీక్ష పాయల్ హెల్త్ కార్డు ఆధారం ఎరువులను వాడుకొనవలెను. రైతు సేవా కేంద్రం నందు యూరియా, ఎరువుల గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా అందుబాటులో కల్పించడం జరుగుతుందని ఈ పొలం పిలుస్తుందో కార్యక్రమంలో రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సర్పంచ్ సహకారం ఎంతో అవసరం: ఎంపిడివో



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామాల్లో ఎటువంటి వ్యాధులు సంభవించమని ఇంచార్జ్ ఎంపీడీవో ఎంవి నరసింహ రమణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కే.బిట్రగుంట చింతలపాలెం దావగూడూరు గ్రామాలలో పారిశుద్ధ్యంపై గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగునీలు నిల్వ ఉంచరాదన్నారు. బీజింగ్ పౌదరు తప్పనిసరిగా చెల్లించాలన్నారు. ఇంటి ముందు చెత్తాచెదాలను వేయకుండా ఇండ్లకు వచ్చే సూపర్ ద్వారా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించాల్సిందన్నారు. వర్మీ కంపోస్ట్ వల్ల ఉపయోగాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రాబోయే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి గ్రామాలలో కార్యకర్తలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ సర్పంచ్ పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కరణం వెంకటేష్



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని గురిజేపల్లి గ్రామానికి చెందిన మండల వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెరుమాళ్ళ రాణి రాజు కుమారుడు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న వైసిపి సీనియర్ నాయకులు కరణం వెంకటేష్ మంగళవారం వారి కుటుంబాన్ని పరమర్శించారు బాలుడిగా ఆరోగ్య సమస్యల గురించి వాకబు చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు బాలుడి కుటుంబాన్ని పరామర్శించారు ఇంకా ఈ కార్యక్రమంలో చిరంజీవి నాని కేసరి చెన్నారెడ్డి రంగయ్య తంగేడు మల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్రా సర్వేను టీంను జయప్రదం చేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వామిత్రా సర్వే కేటాయించిన టీమ్‌ల ద్వారా ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో ఎంపీ నరసింహారావు మూర్తి పేర్కొన్నారు. కానీ టీము సహకరించకపోవడం వల్ల ఈ కార్యక్రమం విజయవంతంగా చేయలేకపోతున్నామని అధికారులు తర్జనభజన పడుతున్నారు. దానికి సర్వేరు విఆర్ఓ సహకరిస్తే ఈ కార్యక్రమం ముందుకు తీసుకు వెళ్ళొచ్చని ఆయన సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం పథకాలు టీంలు అంతా కలిసి పని చేస్తేనే అప్పుడే ఆ పనికి సాధ్యం అన్నారు. కేవలం పంచాయతీ కార్యదర్శితో ఈ కార్యక్రమం సాధ్యపడాలంటే అసాధ్యమని ఆయన తెలిపారు.

## వేంకటేశ్వరస్వామి దర్శించుకున్న నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్: తిరుమల తిరుపతిలో మంగళవారం కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని టిడిపి యువ నాయకులు కట్టా బ్రహ్మారెడ్డి, తలమల్ల వెంకట్రావులు దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వెంకటేశ్వరస్వామి ప్రార్థించారు.

సూర్య www.suryaa.com





## సభా ఏర్పాట్లను మంత్రులతో కలసి పరిశీలించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: ఈ నెల 10వ తేదీన అనంతపురం ఇంద్రప్రస్థ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభ ఏర్పాట్లపై సహచర ఎమ్మెల్యేలు, మంత్రితో కలిసి చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఈ 15 నెలల్లో అమలు చేసిన రూ.లక్ష కోట్ల విలువైన సంక్షేమ పథకాలతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి నివేదించే ఈ విజయోత్సవ సభకు కూటమి పార్టీల అగ్రనేతలు హాజరు కానున్న నేపథ్యంలో డీజీపీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి సభా ప్రాంగణంలో ప్రధాన వేదిక, పార్కింగ్, ఇతరత్రా పనులను పర్యవేక్షించాను. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చేపట్టే అన్ని రకాల ఏర్పాట్లపై చర్చించారు.

# రైతు సేవాకేంద్రాల్లో సమృద్ధిగా ఎరువులు

- రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం
- నల్లబర్లీ పొగాకు సాగు చేయరాదు
- రైతు సేవా కేంద్రాల వద్ద అవగాహన సదస్సులు




కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - వ్యవసాయ శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కనిగిరి మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రసాయన ఎరువులు వాడకం, నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని అంశాలపై తహశీల్దార్ ఏవి రవి శంకర్ ,మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ ,మండల పరిషత్ విస్తరణ అధికారి రామిరెడ్డి ,మండల ఉద్యాన అధికారి పి.విష్ణు ప్రియ అధ్యక్షతన నాలుగు బృందాలుగా ఏర్పడి మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు విస్తృత స్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవి శంకర్ మాట్లాడుతూ యూరియా రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉందని కావలసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి తీసుకోవాలన్నారు .నల్లబర్లీ పొగాకు సాగు చేయకుండా ఇతర పంటలు సాగుచేసుకోవాలని తెలిపారు .మండల పరిషత్ విస్తరణ అధికారి రామిరెడ్డి మాట్లాడుతూ అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడాలని విచక్షణా రహితంగా ఎరువులు వాడరాదన్నారు. వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడాలని, ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా వాడకం పెంచాలని ,ఎరువులకు పెట్టే ఖర్చు తగ్గిస్తూ నిఖర ఆదాయాన్ని పెంచుకోవాలని, అధికంగా ఎరువులను వాడటం వలన సారవంతమైన భూమి సాగుకు పనికి రాకుండా, పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ రైతులకు తలకు మించిన భారంగా అవుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు యారవ శ్రీనివాసులు ,అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు ,గ్రామ వ్యవసాయ సహాయకులు, పంచాయతి కార్యదర్శులు ,పశుసంవర్ధక సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## చీరాల సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్సీల భూముల్ని మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులకు సహకరించిన చీరాల సబ్ రిజిస్ట్రారుపై విక్టిమైజేషన్ ఎట్ ది హ్యాండ్సఫ్ పబ్లిక్ సర్వెంట్ కింద ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి చర్యలు తీసికోవాలని దళిత నేతలు నీలం నాగేంద్రరావు, మాచవరపు జూలియన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ జిల్లా రిజిస్ట్రారు శైలజను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ వారు మాట్లాడుతూ 2005లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 13 మంది ఎస్సీ కులస్తులకు, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కారంచేడులో 49 సెంట్ల వ్యవసాయ భూమిని భూమి కొనుగోలు పథకం కింద కొనుగోలు చేసి ఇచ్చారన్నారు. వెంటనే 13 మంది ఎస్సీ కులస్తుల నుండి ఎస్సీ కార్పోరేషన్ తనఖా రిజిస్ట్రేషన్ చేయించుకుందన్నారు. చీరాలకు చెందిన ప్రభుత్వ టీచర్ బాబు ఎస్సీలకు అప్పు కింద భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఎస్సీ కార్పోరేషన్ తనఖాలో ఉన్న ఈ భూముల్ని అమ్మకూడదు, కొనకూడదు, రిజిస్టర్ చేయకూడదు అన్నారు. అయితే 2011లో అప్పటి చీరాల సబ్ రిజిస్ట్రారు వై.రంగారావు ఎస్సీ కార్పోరేషన్ తనఖాలో ఉన్న భూముల్ని అక్రమంగా రిజిస్టర్ చేశారన్నారు. అప్పు తిరిగి చెల్లిస్తాం, భూములు ఇవ్వాలని బాబు మాస్టర్‌ను అడుగుతుంటే అడ్డం తిరిగారన్నారు. ఎస్సీలకు ఆర్థికంగా నష్టం కలిగించిన చీరాల సబ్ రిజిస్ట్రారుపై విక్టిమైజేషన్ ఎట్ ది హ్యాండ్సఫ్ పబ్లిక్ సర్వెంట్ ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేయించాలని నీలం నాగేంద్ర రావు, మాచవరపు జూలియన్, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి, జిల్లా రిజిస్ట్రారు శైలజకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టరుకు నివేదిక ఇస్తానని జిల్లా రిజిస్ట్రారు శైలజ తెలిపారు.



## యూరియా కొరత.. వైసిపి ఫేక్ ప్రచారం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని వైసీపీ ఫేక్ ప్రచారం -ఫేక్ ధర్నాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని డిసీఎంస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి ,రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి ,విమర్శించారు .స్థానిక అమరావతి గ్రౌండ్ లో మంగళవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు .ఈ సంధర్భంగా మాట్లాడుతూ వైసీపి నాయకులకు ధైర్యం ఉంటే యూరియా కొరత ఎక్కడ ఉందో రైతుల మధ్యలోకి వెళ్లి చూపించాలని సవాల్ విసిరారు .కనిగిరి సబ్ డివిజన్ లో రైతులకు నేటికీ 173.247 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందన్నారు .సబ్ డివిజన్ పరిధిలో నేడు 18.498 మెట్రిక్ టన్నుల విక్రయం జరిగిందని తెలిపారు .6 మండలాల రైతులకు గత నెల రోజులలో 298.915 మెట్రిక్ టన్నుల యూరియా అందించడం జరిగిందన్నారు .ఏపి మార్క్ ఫెడ్‌కు 210.075 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అని అధికారులు తెలియజేసినట్లు వివరించారు .రెండు నెలలుగా ఒక్క రైతు కూడా యూరియా అందలేదని వ్యవసాయ అధికారుల వద్ద ఎక్కడ కూడా ఫిర్యాదు చేయలేదని చెప్పారు .సూపర్ 6 %-% సూపర్ హిట్ విజయోత్సవం భయపెడుతోంది కాబట్టే వైసీపీ నాటకాలు ఆడుతున్నదని విమర్శించారు .ఇప్పటికైనా వైసీపి నాయకులు ఫేక్ ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు .ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ ,పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,కనిగిరి ,వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి ,కె ఇంద్రభూపాల్ రెడ్డి ,పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి ,సింగిల్ విండో అధ్యక్షులు అద్దంకి రంగబాబు ,టీడీపి నాయకులు పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి ,రోషన్ సంధాని ,షరీఫ్ ,బారా ఇమామ్ ,పెద్దన్న ,నరసయ్య ,వాజిదా ,అరుణ తదితరులు పాల్గొన్నారు .

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన సేవ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉన్న ఆనందం మరి ఎందులో ఉండదని బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ అన్నారు. బాపట్ల పట్టణం 19వ వార్డు మార్కెట్ నివాసి నాగూర్, కుటుంబానికి జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు పసుపులేటి మహేష్, విజయరావు నరేష్, సాంబ సతీష్ ఎస్.కె.ఆసియాకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గంలో జనసేన నాయకులు విన్నకోట సురేష్, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందుంటారని అందుకోసం ఆయన స్వచ్ఛందంగా తన సొంత డబ్బుతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అఖండ ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి వృద్ధులకు చిన్నారులకు అగ్ని బాధితులకు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అలాగే ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఫౌండేషన్ తరపు నుంచి వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయనను జనసేన నాయకులు అభినందిస్తూ ఆయన సేవలను కొనియాడారు.

## రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం: కోన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజవర్గంలో తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమంలో శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నాగార్జున, రైతులతో కలసి ఆర్డీవోకు ఆయన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వరి సాగు జరుగుతుంటే రైతులకు అవసరమైన యూరియా అందించటంలో ఈ టిడిపి ప్రభుత్వం విఫలం అయిందన్నారు.తెలుగుదేశం వాళ్ళ ఇళ్లల్లో యూరియా బస్తాలు నిల్వ ఉంటున్నాయి, యూరియా కావాలంటే తెలుగుదేశం పార్టీ వారి ఇంటికి వెళ్లి చేతులు కట్టుకొని అడుక్కోవలసిన దుస్థితి ఈ రోజు రైతులకి ఏర్పడిందన్నారు. అవసరమైన చోట కాకుండా అవసరం లేని చోట్ల యూరియా బస్తాల నిల్వలు ఉంటున్నాయి, ఆ ఊరికి ఈ ఊరికి తగాదాలు పెట్టే కార్యక్రమం చేస్తుంది టిడిపి ప్రభుత్వం, గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసిన సమయంలో రైతులకు నాట్లు వేసినప్పటి నుంచి కోత కోసి ధాన్యాన్ని అమ్ముకునే వరకు రైతులకు వైసిపి ప్రభుత్వం అండదండలుగా ఉంది, కానీ అటువంటి పరిస్థితి ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో కనబడుటలేదన్నారు. రైతుల కోసం ఇటువంటి ధర్నాలు కాదు అవసరమైతే ఎంటువంటి నిరసన కార్యక్రమాలు చేయడానికి అయినా వెనకాడేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలి: నాగకిషోర్

నిజాంపట్నం, మేజర్ న్యూస్: గుంజ వ్యాధి సమస్యలు ఉన్నవారు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఐ టి డి పి నిజాంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు పరిశ నాగ కిషోర్ తెలియజేశారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు టిడిపి నేత శివపసాద్ ఆదేశాల మేరకు విజయవాడ హెల్ప్ హాస్పటల్ వారి చే గుండె వైద్య శిబిరాన్ని దిండి పంచాయతీ పరిశావారిపాలెం గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 80 మందికి గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స కోసం విజయవాడ హెల్ప్ హాస్పిటల్ కి రావాల్సిందిగా ఉచిత వైద్యం అందిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

జనవరి నుంచి ఉపాధి హామీ పనులు - మాదాలవారిపాలెం, కంబాలపాడు గ్రామసభల్లో ఎమ్మెల్యే కందుల





పొదిలి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి అన్ని విధాల సాధ్యమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాదాలవారిపాలెం, కంబాలపాడు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో మాదాలవారి పాలెం, కంబాలపాడు ప్రజలకు ఉపాధి హామీ పనులు లేకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. కోర్టు స్టే తీసుకుని వచ్చి జనవరి నుండి ఆయా గ్రామ ప్రజలకు ఉపాధి హామీ పనులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుండడంతో పేదల జీవితాల్లో సరికొత్త వెలుగులు నిండాయన్నారు. రైతుల సంక్షేమం కోసం, వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం సఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేని వైకాపా నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ యూరియా కొరత లేదని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఆయా గ్రామ సభలలో ఎంపీడీవో శోభన్ బాబు,ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి మాజీ కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను విద్యుత్ శాఖ కాంట్రాక్టర్, తానికొండ వెంకటరావుయువ నాయకులు ఆవులూరి కోటప్పనాయుడు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ, శిశు మరణాలను నియంత్రించాలి

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వైద్యాధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాతృ, శిశు మరణాలను నివారించడానికి ప్రతీఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎండిఆర్ సమావేశంలో ఏప్రిల్, మే, జూన్ మాసాలలో జిల్లాలో సంభవించిన మాతృ, శిశు మరణాలపై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షించారు. ఈ మూడు నెలల కాలంలో ఒక బాలింత మృతి చెందినట్లు అధికారులు వివరించగా, ఆ బాలింత మృతికి కారణాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ వైద్యాధికారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆయా ఆసుపత్రుల్లో ఉన్న వసతులు, వైద్యుల గురించి ప్రశ్నించారు. బాలింత మృతిపై వైద్యారోగ్య శాఖ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి సమగ్ర నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్, వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలో 2024-25, 2025-26లో జూలై వరకు జరిగిన గర్భాశయ శస్త్రచికిత్సలపై జిల్లాకలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, జిజిహెచ్ సుపరింటెండెంట్ డా. మాణిక్యాలరావు, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సంధ్యా రాణి, డిఐఓ డా. కమలశ్రీ, ఐసిడిఎస్ పిడి సువర్ణ, పలువురు వైద్యాధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను మంత్రి డాక్టర్ స్వామి పరిశీలన

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పలు నిర్మాణ పనులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పరిశీలించారు. మంగళవారం స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మంత్రి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి పలు సూచనలు చేశారు.

## సూపర్ సిక్స్ విజయోత్సవ ఏర్పాట్లును ఎమ్మెల్యే బిఎన్ పరిశీలన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అనంతపురంలో ఈనెల 10వ తేదీన జరిగే సూపర్ సిక్స్ విజయోత్సవ సభ ఏర్పాట్లను మంగళవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్.విజయ్ కుమార్ పరిశీలించారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ తో పాటు కందుకూరు, కమలాపురం, చంద్రగిరి ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, కృష్ణ చైతన్య రెడ్డి, పులిపర్తి నాని తదితరులు ఏర్పాట్లును పరిశీలించిన వారిలో ఉన్నారు.

## వరి విత్తనాలను సీజ్ చేసిన ఏవో



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రాజంపల్లి గ్రామంలో వరి విత్తనాలను మండల వ్యవసాయ అధికారి కే.రాధ సీజ్ చేశారు. ఆ గ్రామంలోని ఎరువులు దుకాణంలో 282 వరి విత్తనాల బస్తాలను అమ్మకాలను నిలుపుదల చేశారు. అనధికారిక గోడౌన్‌లో గల 250200 విలువ గల వరి విత్తనాలను అమ్మ కాలను నిలుపుదల చేసి మేము ఇవ్వడం జరిగిందని ఏడీఏ బాలాజీ నాయక్ తెలిపారు. మండలంలో యూరియా ఎటువంటి కొరత లేదని అధికారులు తెలిపారు.

# పేముల మోజేష్ వల్ల నాకు ప్రాణహాని ఉంది

నా భర్త ఆస్తులను కాజేయాలని నన్ను బెదిరిస్తున్నారు
మీడియాతో బాధిత మహిళ దుడ్డు ఏమలియమ్మ ఆవేదన



ఒంగోలు, మేజర్‌న్యూస్: బిజేపి నాయకులు అని చెప్పుకుంటున్న పేముల మోజేష్ వలన నా కుటుంబానికి ప్రాణ హాని ఉందని ఒంగోలుకు చెందిన బాధిత మహిళ దుడ్డు ఏమేలియమ్మ ఆరోపించారు. బాధితురాలికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య అండగా నిలిచారు. మంగళవారం ఇరువురు అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలను బాధితురాలు ఏమలియమ్మ తెలియజేశారు. వివరాల్లోకి వెళితే దుడ్డు ఏమలియమ్మ భర్త జయచంద్రరావు విద్యుత్ శాఖలో ఉద్యోగం చేస్తూ 25.01.2025న మరణించారు. మరణం అనంతరం 25.02.2025న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కొరకు ఆన్లైన్లో అప్లై చేసుకుని ఒంగోలు తహసీల్దారి వారి కార్యాలయాన్ని సంప్రదించాను. అయితే 8 నెలలు గడుస్తున్నా ఇంత వరకు సర్టిఫికేట్ ఇవ్వక పోగా కుంటి సాగులు చెబుతూ తహశీల్దార్ కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకరాగా డిఆర్డీని విచారణ నిమిత్తం ఎంక్వైరీ వేశారు. జిల్లా రెవిన్యూ అధికారి ఇరువర్గాలను పిలిచి మేము లేవనెత్తిన అభ్యంతరాలను పరిశీలించి వీఆర్వో శ్రీహరిని ఎంక్వయిరీ నుండి తప్పించారు. అయినా డిఆర్వో సూచనలను ఒంగోలు తహసీల్దారు వారు పట్టించుకోకుండా వీఆర్వో శ్రీహరి సృష్టించిన తప్పుడు రిపోర్టుని ఆధారంగా చేసుకుని నేను స్వయంగా స్వతంత్రంగా ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా సమర్పించినటువంటి రిపోర్టుని పక్కనపెట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో మా భర్త తరుపున బంధువులు నాపై అనేక ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. వారికి వత్తాసుగా నా భర్త ఆస్తులను కాజేయాలని ఉద్దేశ్యంతో బిజేపి నాయకుడు అని చెప్పుకుంటున్న పేముల మోజేష్, రాజారావు, సురేష్‌లు నాపై దౌర్జన్యానికి, దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అను క్షణం నా ఇంటి ముందు పహారా కాస్తూ నిన్ను చంపేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. వారి నుండి నాకు, నా బిడ్డకు ప్రాణ హాని ఉందని, నా కుటుంబానికి రక్షణ కల్పించాలని ఉన్నతాధికారులను కోరారు. అదే విధంగా నా భర్త ఆస్తులు, వాటి హక్కుదారుల విషయంలో డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులకు విచారణ చేపించి నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బిల్లా చెన్నయ్య మాట్లాడుతూ దళిత మహిళ అయిన దుడ్డు ఏమేలియమ్మ భర్త చనిపోయి దుఖంలో ఉంటే భర్త తరుపు చెల్లులు ఆస్తులు కాజేయాలని సూచిస్తున్నారని ఆరోపించారు. వారికి వత్తాసుగా భూ కబ్జాదారులు పేముల మోజేష్, రాజారావు, సురేష్‌లు పలుకుతూ ఆమెపై అనేక రూపాల్లో మాటల దాడులకు దిగుతున్నారని అన్నారు. న్యాయబద్ధంగా భర్త నుండి బాధిత మహిళకు రావాల్సిన ఆస్తులు, బెనిఫిట్స్ వచ్చేలా చూడాలని, ఈ విషయంలో పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఉన్నతాధికారులను కోరారు. దుడ్డు ఏమేలియమ్మకు న్యాయం జరిగేంత వరకు తాము అండగా ఉంటామని, ఆమెను బెదిరిస్తున్న భూ కబ్జాదారులు పేముల మోజేష్, రాజారావు, సురేష్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియాతో సమావేశంలో సంఘం నాయకులు అనీల్ ఉన్నారు.

సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడొద్దు




దర్శి, మేజర్‌న్యూస్: విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు వాడటం వలన పొలాల ఆరోగ్యం మనుషుల ఆరోగ్యం పంటల ఆరోగ్యం దెబ్బ తింటుందని ఏవో రాధా అన్నారు. మండలంలోని రాజంపల్లిలో మండల స్థాయి అధికారులు తహసిల్దారు, ఎంపీడీవో,మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో యూరియా ఔట్రిచ్ (చేరవేయు)ప్రోగ్రాం పొగాకు(నల్ల బర్లీ) వాడకం తగ్గించుట పై రైతులందరికీ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ఆర్ ఐ పరిటాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, నానో ఎరువులను అలవాటు చేసుకోవాలని తెలిపారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సూచనలను తప్పక పాటిస్తూ ఎరువులకు పెట్టే ఖర్చును తగ్గించుకొని నికర ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. జీవన ఎరువులు వాడుకొని పర్యావరణ పర్యావరణాన్ని రక్షించి నేల ఆరోగ్యాన్ని పరీక్షించాలని మండల స్థాయి అధికారులు కోరారు.

## సీతారాంకు ఘన నివాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సిపిఎం చీమకుర్తి మండలం కమిటీ ఆధ్వర్యంలో పంగులూరి కృష్ణయ్య భవన్లో మంగళవారం సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరీ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బెజవాడ శ్రీను, పొత్తూరి సురేష్,తొట్టెంపూడి రామారావు శీలం ఆదినారాయణ పులి ఓబులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం... నానో ఎరువులను వినియోగిద్దాం



మార్కాపురం, మేజర్‌న్యూస్: రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం- నానో ఎరువులను అలవాటు చేసుకుందాం. నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని విస్తృత స్థాయి అవగాహన సదస్సులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్కాపురం మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలో మంగళవారం రసాయన ఎరువులు వాడకం మరియు నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని మొదలగు అంశాలపై సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయ్ అధ్యక్షతన మూడు జట్లుగా మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు విస్తృత స్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడిఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ యూరియా మన రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని కావలసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి తీసుకోవాలని అదే విధంగా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని ఇతర పంటలు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని వాటికి బదులుగా ఇతర పంటలు సాగు చేసుకునేలా అవగాహన కల్పించారు. రైతులకు కావలసిన ఎరువులు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని వాటి గురించి ఆందోళన చెందనవసరం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ టొబాకో తరఫున అశోక్, ఏడిఏ బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయి, గ్రామ వ్యవసాయ సహాయకులు, పశుసంవర్ధక డాక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.





# భూ మాయాజాలం

మొదటి పేజీ తరువాయి

కొనుగోలుదారులూ వివాదాల్లోకి చేరారు. ఇపుడు బాధితులుగా నిలిచారు. కోర్టులచుట్టూ తిరగలేక తమ ప్లాట్లను వాళ్లే స్వయంగా స్వాధీనం చేసుకున్నారు. ఆభూమిలోకి వెళ్లి చుట్టూ కంచె వేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఒకవర్గం హక్కుదారులు బలవంతంగా కబ్జాచేశారంటూ ఆరోపించారు. పోలీసులను ఆశ్రయించారు. దీంతో తెరపైకి తాజాగా మరోకొత్త వివాదం వచ్చింది. ఇది సహజంగానే రాజకీయరంగు పులుముకోవడం సహజం. పంచాయతీలు నిర్వహించేందుకు పాలకపక్షనేతలూ రంగంలోకి దిగడం వంటివి జరిగిపోయాయి. ఈ వ్యవహారం పట్టణంలో తీవ్ర చర్చకు తావిచ్చింది.

### భూ చరిత్ర ఇదీ..

సుజాతనగర్ వెనుకబాగంలో సర్వే నెం. 2221, 221 బై2, 223 సర్వేనెంబర్లలో 16 ఎకరాలు భూమి ఉంది. ఇది పూర్వం పట్టణానికి చెందిన బండారు జాలయ్య అనే వాళ్లకు టుంబీకులకు చెందింది. వీరిలో కొంత అంటే సగం భూమిని వాటాదారులు ముగ్గురు 1894లో పేర్ల చిన్నబ్బి అనే వ్యాపారికి అమ్మారు. ఇది పోగా సగం బండారు జాలయ్య కుటుంబాలకు ఉంది. దీన్ని వెంచర్లు వేయగా 1980నుంచి అమ్మకాలు జరిగాయి. సుమారు 70 మందికిపైగా ఈ భూముల్లో బండారు కుటుంబీకులు వేసిన వెంచచర్లలో ప్లాట్లు కొన్నారు. అయితే ఈ భూమి మొత్తం బండారు వంశీయుల ఆధీనంలోనే ఉంది. అప్పట్లో పొలం కొనుగోలు చేసిన పీర్ల వంశీయులు కూడా దీన్ని స్వాధీనం చేసుకోలేదు. అయితే 1965లో వీలు మానా ఆధారంగా పీర్ల వంశీయుల నుంచి మనవడు పేరుతో హక్కు వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇక్కడ నుంచీ నూనె మోహన్ రావు, రవికుమార్ కుటుంబీకులు హక్కుదారులుగా ఉన్నారు. ఈ భూ వివాదంతోకి వీళ్లు హక్కు దారులుగా ఉన్నారు. మరో వైపు బండారు వాళ్లు ఉన్నారు. ఈ రెండు కుటుంబాల మధ్యనే హక్కుల విషయంలో గానీ, కౌలు విషయంలో గానీ 1979 నుంచి కేసులు నడుస్తున్నాయి. అయితే ఇరు కుటుంబాలకు చెరి సగం భూమి కోర్టుల ద్వారా చెందింది. దీన్ని సకాలంలో స్వాధీనం చేసుకోవడం, కాపాడుకోవడం, హద్దులు నిర్ణయించుకుని అను భవంలోకి తీసుకోవడంలో నిర్లక్ష్యమే కొంప ముంచింది. ధరలు పెరిగాక ఇపుడు భూముల పరిస్థితి చెప్పేదికాదు. అప్పట్లో ఎకరం రెండు వందలకు రాయించుకున్నారని సమాచారం. ఇపుడ అక్కడ ఎకరం కోట్లలో ఉంది. ఇప్పుడు ఎవరివాదనలు వాళ్లవిగా ఉన్నాయి.

### మా తాత ద్వారా 8.16 ఎకరాల భూమి సంక్రమించింది : నూనె రవికుమార్

1965లో మా తాత మా అన్నను దత్తతు తీసుకుని సర్వే నెంబరులోని 221, 222బై2, 223లో భూమిని ఇస్తూ వీలుమానా రాశారని నూనె రవికుమార్ తెలిపారు. ఈ భూమిని కొందరు ఆక్రమించారని ఆరోపించారు. పోలీసులకు ఆయన పిర్యాదు చేశారు. 1979లో కౌలు చెల్లించనందున ఉమ్మడి పొలంగా ఉన్నందున దాన్ని పార్టీషన్ చేయాలని కోర్టులో కేసువేశామన్నారు. 1994లో కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఈ భూమిలో బాగస్వాములుగా ఉన్న బండారు కుటుంబీకులు హైకోర్టుకు వెళ్లగా అక్కడా మాకు తీర్పు అనుకూలంగా వచ్చిందన్నారు. 2003లో 8.16 ఎకరాలు తమకు స్వాధీనం చేసిందన్నారు. 2005లో వీలునామా ద్వారా భూమి పొందిన వ్యక్తి తన అన్నదమ్ములకూ కొంత వాటా ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. కొందరు కేసులు కోర్టులో ఉండగా వేసిన వెంచర్లలో ప్లాట్లు కొన్నారని, అవి చెల్లుబాటు కావని రవికుమార్ చెప్పారు. వాళ్లే ఇపుడు భూమిలోకి చొరబడి చుట్టూ కంచెవేశారని ఆరోపించారు.

### బండారు కుటుంబీకుల భూముల్లోనే కొనుగోలు చేశాం : ప్లాట్ల యజమానులు

ఈ భూములు బండారు కుటుంబీకులు కొంత భూమిని అమ్ముకోగా మిగిలిన 7.94 ఎకరాల్లోనే వెంచర్లు వేశారని, వాటిని తాము కొనుగోలు చేసినట్లు ప్లాట్ల యజమానులు చెబుతున్నారు. 1980 నుంచి తాము ఈప్లాట్లను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నట్లు చెప్పారు. పీర్ల చిన్నబ్బి అనే వ్యాపారి అప్పట్లో ఎంత కొన్నారో గానీ అప్పటి నుంచి బండారు వాళ్ల కిందే భూమి ఉందన్నారు. అయితే అమ్మకాలు, పంపకాల్లో సరైన మార్గంలో వెళ్లనందునే వాళ్ల మధ్య పేచీలున్నట్లు తెలిపారు. 1917లోనే పీర్ల బిన్నబ్బి అనే వ్యక్తి తాను కొనుగోలు చేసిన భూమిని 1917లో పాదర్తి బుచ్చంశెట్టికి అమ్మినట్లు డాక్యుమెంటు కూడా ఉందన్నారు. ఏదేమైనా వీలునామా ద్వారా సంక్రమించిన ఆస్తికీ, తాము కొన్న ఆస్తికి సంబంధం లేదని ప్లాట్లు కొనుగోలు దారులు చెబుతున్నారు. వాళ్లభూమి వాళ్లకు ఉందని చెబుతున్నారు. అయితే పంపకాల్లో భూమిని అడ్డంగా పంపకాలు చేయకుండా నిలువునా అంటే ఉత్తరం నుంచి దక్షిణంకు కొలతపెట్టి చీల్చడం వల్లనే సమస్య తలెత్తిందని కొనుగోలు దారులు వాపోతున్నారు. సుజాతనగర్ రోడ్డుకు దగ్గరగా భూమి వచ్చేలా కొలవడం వల్లనే సమస్యవచ్చిందన్నారు. ఏదేమైనా ఇపుడు ఆ భూమిలో వేసిన ప్లాట్లను కొనుగోలు చేసిన వాళ్లు కూడా ఏళ్లతరబడి కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. భూమి పూర్వహక్కుదారుల మధ్య వివాదాల వల్ల ప్లాట్లు కొనుగోలు చేసిన వాళ్లు కూడా ఇప్పుడు బాధితులుగా మారారు. ఏం చేయాలో దిక్కుతోచక బలవంతంగా తమ ప్లాట్లను స్వాధీనం చేసుకున్నారు.

# గొట్టిపాటి లక్ష్మీ చొరవతో ఎన్ఎస్పి కాలువలకు మహర్దశ







దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చొరవతో ఎంఎస్పి కాలువకు మహర్దశ పట్టింది. మండలంలోని వేంపాడు నుండి పోలవరం ఎన్.ఎస్.పి కాలువకు మారమ్మత్ పనులకు శ్రీకారం చుట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కాలువల్లో చల్లచట్లతోటి పెరిగి చిట్టాడవిని తలపిస్తూ విధంగా ఉండేవి. అరా

### పూడికతీత పనులకు శ్రీకారం

కొరగా వచ్చిన నీళ్లతో ముందుకు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఆ సమస్యను రైతులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆమె స్పందించారు డాక్టర్ లక్ష్మి సొంత నిధులతో కాలువమారమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు మూడు కిలోమీటర్లు మేర కాల్వలోని చిల్ల చెట్లను, కట్ల పై ఉన్న తెల్లచెట్లను తొలగించారు కొంతమేర కాలవలోని పూడికను జెసిబి సాయంతో తొలగించారు సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి కాలవమర మత్తు పనులు చేయిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు

పంగులూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయంలో సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు అధిక దిగుబడులు సాధించ వచ్చు అని మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కొండమంజులూరు, కోటపాడు గ్రామాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించు కోవాలని, పంట నమోదు వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. పొలం కౌలుకు తీసుకుని రైతు తప్పనిసరిగా కౌలు కార్డులు పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో పాక్స్ ప్రెసిడెంట్ రావుల సింగరకొండ, నాయకులు గడ్డం నాగేశ్వరావు , వ్యవసాయ సహాయకులు పవిత్ర, రోజి , రైతులు పాల్గొన్నారు.

# యూరియా ఔట్రీచ్ ప్రోగ్రామ్ అవేర్నెస్



తర్లపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రైతు సేవ కేంద్రాల అన్నిటిలో మండల వ్యవసాయ అధికారి, తాసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో యూరియా ఔట్రీచ్ ప్రోగ్రాం అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వారు అవగాహన కల్పించారు. అధికంగా గంటలకు యూరియా వేయరాదు. కేవలం రెండు దఫాలు మాత్రంయూరియానివినియోగించాలి, అధికంగా యూరియా వినియోగించడం వలన పంటలపై చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి తద్వారా రైతులకు పురుగుమందులు పిచికారి ఖర్చు ఎక్కువవుతుంది కాబట్టి మోతాదుకు మించి యూరియాను వినియోగించరాదని తెలియజేశారు. యూరియాకు బదులుగా నానో యూరియాను ఉపయోగించడం ద్వారా వాతావరణ కాలుష్యం తగ్గి, ఎరువులు పెట్టుబడి కూడా తగ్గించుకోవచ్చని, నానో యూరియా పిచికారి చేయటం వలన మానవ ఆరోగ్యంపై ఎటువంటి చెడుప్రభావం ఉండదని సూచించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులు ఎరువులను తగిన మోతాదులో వాడాలని తెలియజేశారు. భూసారాన్ని పెంచుకోవడానికి బయో ఫెర్టిలైజర్స్ వాడాలని తెలిపారు. పచ్చిరొట్ట పైర్లను సాగు చేయటం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వలన కెమికల్ ఫర్టిలైజర్స్ ఖర్చు, వాడకం తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామవ్యవసాయ సహాయకులు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.




## సచివాలయాన్ని సందర్శించిన ఇన్చార్జి ఎంపీడీవో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో ఉన్న సచివాలయం కార్యాలయాన్ని ఇన్చార్జ్ ఎంపీడీవో ఎంవి రమణమూర్తి మంగళవారం సందర్శించారు. అయితే ఈ కార్యాలయంలో 11 శాఖలు గాను ఐదు శాఖలు మాత్రమే ఉండటం ఆశ్చర్యంగా ఉందన్నారు. మిగిలిన శాఖలో ఏమయ్యారని ప్రశ్నించగా ఇప్పుడే అలా పోయారు. ఇప్పుడే ఫీల్డ్ లోకి పోయారు ఇప్పుడే బయటికి పోయారు అనే సమాధానం వచ్చిందే తప్ప బయోమెట్రిక్ వేసి వెళ్లిపోయారని సంగతి చెప్పలేకపోయారు. పనితీరు బాగలేదన్నారు. పద్ధతి మార్చుకోలేకపోయారు. ప్రభుత్వాలు మారినా సచివాల సిబ్బంది పనితీరు మార్పు రాలేదన్నారు వస్తున్నారు వెళ్తున్నారు తప్ప ఏం చేస్తున్నారు అర్థం కాలేని పరిస్థితిలో ఉన్నారన్నారు.

## కొరమీను సాగుకు దరఖాస్తులు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మంచి పోషక విలువలు కలిగి ఉండి, మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న కొరమీను చేపలను కొద్దిపాటి స్థలంలో వ్యవసాయానికి అనుబంధంగా ఈ సర్కులేటర్ ఆక్వా సిస్టం పథకంలో పెంపకం చెయ్యాలనే లబ్ధిదారులు బాపట్ల జిల్లా చిన్న గంజాం మండల వెలుగు డిఆర్డి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని డిపిఎం రవీంద్ర, ఎపిఎమ్ జి.సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎపిఎమ్ సుబ్బారావు వివరాలు తెలియాజేస్తూ 4.50 లక్షల విలువ గల యూనిట్‌లో 35శాతం బ్యాక్ అండ్ సబ్సిడీ, 10శాతం బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ ఉంటుదని తెలిపారు. లబ్దిదారులు రిజిస్టర్ భూమి కలిగి ఉండి త్రీఫేస్ కరెంటు, బోరు, డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం కలిగివుండలన్నారు. మహత్మ గాంధీ ఉపాధి హామీ పథకంలో ఫామ్ పాంట్స్ పొందిన వారికి మొదట ప్రాముఖ్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ఔత్సాహికులు చిన్నగంజాం వెలుగు కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలియచేశారు.



## ఖరీఫ్ సీజన్‌కు ఈక్రాప్ చేయించుకోవాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చీరాలనగర్, కొత్తపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి రైతు తమ పంటను ఖరీఫ్ సీజన్‌కు ఈ-క్రాప్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిర్మల దేవి, ఏఈఓ రుద్రాంబ, వీఏఏ మనీష పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందిస్తున్నాం: ఏవో



రేపల్లె, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ప్రతి రైతుకు సరిపడా యూరియా అందిస్తున్నామని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు తెలిపారు. మంగళవారం మండలంలోని వ్యవసాయ రెవెన్యూ పోలీస్ వారి ద్వారా రైతు సేవ కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మహేష్ మాట్లాడుతూ పిరాట్లంక 20 మెట్రిక్ టన్నులు చాట్రగడ్డ 20 మెట్రిక్ టన్నులు,మొల్లుగంట-20మెట్రిక్ టన్నులు ,మొర్లవారిపాలెం-20 మెట్రిక్ టన్నులు, పోటుమేరక 20 మెట్రిక్ టన్నులు యూరియా వచ్చింది అని ప్రతి రైతుకి సరఫరా చేశామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో యూరియా ఎన్ఫోర్స్మెంట్ టీం ఏర్పాటు చేయడం జరిగింది ఇందుకు మండలంలోని యూరియా కొరత నియంత్రించేందుకు త్రీమెన్ కమిటీ తాసిల్దార్, అగ్రికల్చర్ ఆఫీసర్, ఎస్ఐ టీమ్‌గా ఏర్పడి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రంలు ల ద్వారా యూరియా పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేపల్లె మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాంబాబు, విఏఏ. , వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల క్షేత్ర పర్యటన




గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎనేబుల్ సర్వీసెస్‌లో భాగంగా మంగళవారం గిద్దలూరులోని స్థానిక వివేకానంద ఐటిఐ కాలేజ్ ని సందర్శించడం జరిగింది. పాఠశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కళాశాలలోని వివిధ పరికరాలను, అక్కడ పనితీరును గమనించి విజ్ఞాన పరమైన అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి అయిన పోలా నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ వృత్తి విద్య శిక్షణ కోర్సులు నేర్చుకుంటే భవిష్యత్తులో తమ కాళ్ళ మీద నిలబడడమే కాకుండా, నైపుణ్యాలను నేర్చుకొని పదిమందికి జీవనోపాధిని కల్పించే స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటరమణ, వారి సిబ్బంది విద్యార్థులకు అనేక అంశాలలో తోడ్పాటునందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సగీర్, ఉపాధ్యాయునీలు సిహెచ్ రమాదేవి, ఒకేషనల్ ఉపాధ్యాయినీలు ఎస్కె హసీనా, బి.ప్రియాంక, కె.అనూష పాల్గొన్నారు.

## కెజిబివిలో భోజన వసతులు పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు విద్యార్థినులకు అందిస్తున్న భోజనం మెనూను మంగళవారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ఎంపిటిసి మండల టిడిపి మాజీఅధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాల కొండయ్య, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్, పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వంటశాలను పరిసరాలను అదేవిధంగా కూరగాయలు నిల్వచేసిన గదిని విద్యార్థినులకు అందించడానికి తయారుచేసిన మధ్యాహ్న భోజనం నాణ్యతను రుచిని పరిశీలించి మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన వసతులు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం తప్పనిసరిగా నాణ్యతగా రుచికరంగా భోజనం అందించాలని ప్రిన్సిపాల్ రేష్మకు సూచించారు. కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగ య్య, యన్.సి. మాలకొండయ్య, చెరుకుపల్లె వెంక టరెడ్డి, బత్తుల వెంకటాద్రి, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, కె.వెంకట కొండయ్య, బోయిన మాలకొండయ్య, బి.వెంకటరామయ్య, వి.వెం కటనారాయణ, మహబూబ్ బాషా, కోటగిరి ప్రసాద్, పఠాన్ ఖాజా, కె.ఏసుదాసు, ఇండ్ల శ్రీను, బి.రవి, చాంద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేని కలసిన పుణ్య శ్రీనివాస్‌కుమార్

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించినందుకు గాను మంగళవారం వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబును ఆయన క్యాంపు కార్యాలయంలో కృతజ్ఞతా భావంతో మోటూరు పుణ్య శ్రీనివాస కుమార్ కలిశారు. ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియచేసి,శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మోటూరు పుణ్య శ్రీనివాస్ కుమార్ తో పాటు భట్టిప్రోలు మండల పార్టీ కన్వీనర్ వి ఆనంద శేషుబాబు,నూతక్కి దినకర్ బాబు,కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, వేములపల్లి జగన్నాథరావు,భట్టిప్రోలు మండలం టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రమాద బీమా చెక్కును అందజేసిన బాలినేని ప్రణీత్‌రెడ్డి, ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణం నందు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన జనసేన క్రియాశీలక సభ్యులు ఐతా గురునాథం కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ తరుపున జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు బాలినేని ప్రణీత్ రెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌ల చేతుల మీదుగా 5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేయడం జరిగింది. అలాగే ఇమ్మడి కాశీనాథ్ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంపించిన సందేశాన్ని ఐతా గురునాథం కుటుంబ సభ్యులకు చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జడా బాల నాగేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, సంతనూతలపాడు ఇంచార్జ్ కందుకూరి బాబు, గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ సాయి బాబు, దర్శి నియోజకవర్గ నాయకులు పాపారావు, అద్దంకి నియోజకవర్గ నాయకులు గోరంట్ల సాయి, మార్కాపురం నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.



## వెల్లటూరులో టిడిపి పార్టీ శ్రేణుల కోలాహలం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మోటూరు పుణ్య శ్రీనివాస కుమార్ ను వెల్లటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు భట్టిప్రోలు మండల తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు మంగళవారం రాత్రి వెల్లటూరులోని పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు. వెల్లటూరు తెలుగుయువత శ్రేణులు చినబాబు చేత కేక్ కట్ చేయించి ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించి నందుకు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మోటూరు పుణ్య శ్రీనివాస్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,శ్రీనివాస్ కుమార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎంపిడివో చక్రపాణి ప్రసాద్‌పై వేటు

- లైంగిక ఆరోపణలు వాస్తవమని విచారణలో వెల్లడి
- సర్వీస్ నుండి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మహిళా కంటింజెంట్ వర్కర్‌పై లైంగిక వేధింపులలో ఎంపీడీవో పై కేసు నమోదు. స్థానిక ఫిర్యాదు కమిటీ విచారణ నిర్వహించి ప్రాథమిక సాక్ష్యంతో సర్వీస్ నుండి పబ్లిక్ సర్వీసెస్ అధికారులు తొలగించారు.

సూర్య www.suryaa.com


# రైతుపోరు పేరిట వైసిపి దగాపోరు

- రాజకీయ లబ్ధి కోసమే జగన్ విష ప్రచారం
- వైసిపి దిగజారుడుతనానికి నిదర్శనం
- అయిదేళ్లలో వ్యవసాయ రంగం నిర్వీర్యం
- చంద్రబాబు పాలనలో రైతులు సుభిక్షం
- వైసిపి తీరుపై ధ్వజమెత్తిన టిడిపి నేతలు



దర్శి, మేజర్‌న్యూస్: విష ప్రచారాలు చేయడంలో వైసీపీ అధ్యక్షుడు రాష్ట్ర వృక్షంగా తయారయ్యాడని దర్శి టిడిపి నేతలు అన్నారు. దర్శి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాల మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. యూరియా కొరత ఉందని తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించి సృష్టించడం వైసిపి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకు వైసిపి తప్పుడు ప్రచారాలు డ్రామాలు కు సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలకు తెర లేపారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. విత్తనాలు, ఎరువులు, నీరు, మద్దతు ధర అన్నింటిని సమయానుకూలంగా రైతులకు అందేలా సీఎం చంద్రబాబు నాయుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కనిగిరి కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద వైసీపీ నాయకులు చేపట్టిన కార్యక్రమం అన్నదాత పోరు కాదని దగాపోరని ఐదేళ్ల కాలంలో రైతులను మోసగించి నేడు నీతులు చెబుతున్నారని టిడిపి నాయకులు అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి సొసైటీ చైర్మన్ కలవకొలను చంద్రశేఖర్ బాబు, తూర్పు వెంకటాపురం సొసైటీ అధ్యక్షులు దామా కృష్ణ, దర్శి -2 డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కామిరెడ్డి వెలుగొండారెడ్డి, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.





ఉప రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో ఓటు హక్కును వినియోగించుకున్న ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, సహచర సభ్యులు






## జిల్లాలో యూరియా కొరత లేదు: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులను, ముఖ్యంగా యూరియాను నిర్దిష్ట ధరలకు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రైవేటు డీలర్లు కూడా నిబంధనల మేరకు పని చేస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. జిల్లాలోని ఎరువుల డీలర్లతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ఊపందుకోవటం, ఎరువుల అవసరం-లభ్యత, షాపుల నిర్వహణ తీరు, ఉల్లంఘిస్తే ఎఫ్.సి.ఓ -1985 చట్టం ప్రకారం తీసుకునే చర్యలపై డీలర్లకు అవగాహన కల్పించారు. జిల్లాలో యూరియాకు కొరత లేదని స్పష్టం చేశారు. అవసరం మేరకు ప్రభుత్వం కేటాయించిందని, ఇందులో 70 శాతాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా, మిగిలిన 30 శాతాన్ని ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. యూరియా విక్రయాలతో నానో యూరియా విక్రయాలకు ముడి పెట్టవద్దని ఆయన చెప్పారు. రైతులకు ఆందోళన కలిగించే పరిణామమేదీ డీలర్ల వైపు నుంచి చోటు చేసుకోకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. డీలర్లకు ఏమైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తాము తీసుకువెళ్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.









# బంక్ ఉందిగానీ.. సౌకర్యం ఒక్కటీ లేదు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ముటుకుల నయారా పెట్రోల్ బంక్ వద్ద ప్రాథమిక సదుపాయాల లేమితో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంధనం కోసం వచ్చే వారికి గాలి, నీటి సౌకర్యం లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. బంక్‌లో ఏర్పాటు చేసిన గాలి మిషన్ చాలాకాలంగా పాడైపోయి ఉండటంతో వాహనదారులు టయర్లలో గాలి నింపుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. గాలి కోసం సమీపంలోని మరో పెట్రోల్ బంక్‌కి వెళ్లాలంటే 12 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి రావడం వాహనదారులను మరింతగా ఇబ్బంది పెడుతోంది.ఇక మంచినీటి సదుపాయం లేకపోవడం కూడా మరో పెద్ద సమస్యగా మారింది. వేడి వాతావరణంలో బంక్ వద్దకు వచ్చే వినియోగదారులు దాహార్తిని తీర్చుకోవడానికి తాగునీరు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. 'పెట్రోల్ బంక్ అంటే కేవలం ఇంధనం మాత్రమే కాదు, వాహనదారులకు అవసరమైన కనీస సౌకర్యాలు కూడా ఉండాలి. ఇక్కడ మాత్రం అలాంటి పరిస్థితి లేదు' అని వాహన దారులు వాపోతున్నారు. స్థానికులు, వాహనదా రులు ఈ సమస్యపై అధికారులు దృష్టి సారించి, గాలి మిషన్ మరమ్మతు చేయడంతో పాటు తాగునీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.









## హుస్సేన్‌పురంలో 'పొలం పిలుస్తుంది'

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని హుస్సేన్‌పురం, వెలిగండ్ల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి తమ్మినేని శిల్ప పాల్గొన్నారు. వ్యవసాయ అధికారిణి మాట్లాడుతూ ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలని అలానే ఈ క్రాప్ ప్రాముఖ్యత గురించి రైతులకు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




## యూరియా అధిక వాడకం అనర్ధదాయకం

అద్దంకి, మేజర్‌న్యూస్: యూరియా అధిక వాడకం అనర్ధదాయకమని సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము అన్నారు. బొమ్మనంపాడు, జార్లపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగం గా ఆయన మాట్లాడుతూ యూరియా విచ్చలవిడిగా వాడకం వలన పంటలు పురుగు మరియు తెగుళ్ల బారిన పడతాయని తెలిపారు. కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు నానో యూరియా వినియోగించాలని నానో యూరియా 500 ఎం.ఎల్ బాటిల్ ధర 225 రూపాయలు ఉంటుంది అని ఇది ఒక బస్తా యూరియా తో సమానమని తెలిపారు. నానో యూరియా వినియోగం వలన పంట ఏపుగా పెరుగుతుంది అని, నీటి కాలుష్యం జరగదని తెలిపారు. మండలం లో యూరియా 50 టన్నులు అందుబాటులో ఉన్నాయని మరో రెండు రోజులలో 100 మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి వస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాని, దినేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఆత్మ మేనేజర్ శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరును ఖండించిన సిపిఎం నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజాసమస్యలను ప్రస్తావించడానికి పోలీసు స్టేషనుకు వెళ్లిన సిపియం నాయకుడు ఊసా వెంకటేశ్వర్లుపై యస్ఐ యం.వి.నాయక్, సిబ్బంది పరుషపదజాలంతో దూషించి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన పోలీసుల ప్రవర్తనను సిపియం నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సోమవారం స్థానిక సిపియం కార్యాలయంలో సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ మండలంలోని రేగులచెలక గ్రామానికి చెందిన యారవ వెంకటసుబ్బయ్య అనే రైతు భూసమస్యపై ఆదివారం సాయంత్రం ఊసా వెంకటేశ్వర్లును అదేవిధంగా ప్రజాశక్తి రిపోర్టర్ వి.అంజిరెడ్డిని మరికొందరిని రేగులచెలకకు చెందిన యారవ వెంకటసుబ్బయ్య అను రైతు పోలీసుస్టేషనుకు తీసుకువెళ్లగా రైతు సమస్యపై మాట్లాడటానికి స్టేషనుకు వెళ్లిన ఊసా వెంకటేశ్వర్లును దుర్భాషలాడినట్లు పోలీసుల వ్యవహారశైలిని సిపియం ఖండిస్తున్నట్లు విషయాన్ని పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు సిపియం నాయకులు అన్నారు. జరిగిన విషయంపై మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు ఊసా వెంకటేశ్వర్లు తెలిపారు.

## రైతులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం





రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులకు ఎరువుల అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రేపల్లె వేమూరు నియోజకవర్గాల సమన్వయకర్తలు డాక్టర్ ఈవూరి గణేష్, వరకూటి అశోక్‌బాబులు ఆరోపించారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పోరుబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో రామలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉందని పోలీస్ అధికారులు మైక్ ద్వారా ప్రచారం చేసినప్పటికీ రెండు నియోజకవర్గాల కార్యకర్తలు తరలివచ్చి పోలీస్ ఆంక్షలను పట్టించుకోకుండా బేతపూడి సెంటర్ వద్ద కొంతమేరకు పోలీసులకు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలకు వాగ్వాదం జరిగింది పోలీసుల ఏర్పాటుచేసిన బారికెడ్లను పక్కకు తోసి వేసుకుంటూ కొంత సమయం గందరగోల వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా సమన్వయకర్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను మోసం చేసిందని రైతు భరోసా అందించడంలో కూడా పూర్తిగా విఫలమైందన్నారు ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడంలో కూడా అధికారులు ప్రభుత్వం పూర్తి విఫలమై ఎరువుల అందించడంలో కూడా ప్రభుత్వం విఫలమై అధిక రైతులపై చంద్రబాబు నాయుడు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారని వారు ఆరోపించారు. రాత్రి సమయాలలో సాగునీరు కోసం వరి పొలాల గట్ల వెంటే వెళ్లి పాముకాటుల గురయ్యాయ రైతులు ప్రాణాలను ఫణంగా పెట్టుకొని వ్యవసాయం చేస్తున్నారని అయినా అధికార పక్షానికి అధికారులకు చీమకుట్టినట్లు కూడా బాధ లేకపోవడం వారి అసమర్ధ పరిపాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కరేటి శేషగిరి మేడికొండ అనిల్ నిజాంపట్నం పార్టీ అధ్యక్షులు రాంబాబు, చిత్రాల ఒబెద్, చిమట బాలాజీ, అబ్దుల్ ఖుద్దుస్,నాగిశెట్టి పవన్, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, కృష్ణా రెడ్డి, షేక్ గౌస్, షేక్ ఖాదర్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి రైతు ఈక్రాప్ నమోదు చేయించుకోండి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని చింతగుంట్ల, తిప్పాయపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి కే.బుజ్జి బాయి పాల్గొన్నారు. వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని అలానే ఈ క్రాప్ ప్రాముఖ్యత గురించి రైతులకు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఉద్యాన శాఖ అధికారి, రైతులు పాల్గొన్నారు.




## కదిరి విద్యాసంస్థల్లో ఏటిఎం ప్రారంభానికి సిద్ధం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు విద్యాసంస్థల్లో నూతనంగా నిర్మాణం పూర్తిచేసుకున్న ఏటియం ప్రారంభానికి సిద్ధం చేసినట్లు కెనరాబ్యాంక్ ఏజిఐ రవి తెలిపారు. మంగళవారం ఏటియం నందు ఎలక్ట్రికల్ పనులు, ఫర్నీచర్, సీసీ కెమెరాలు ఇతర పనులను కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటర్నెట్ పనులు పూర్తికాగానే ఈ వారం లో ఏటియం సేవలు వినియోగదారులు ఉపయోగించుకునేలా ఏటియం ప్రారంభిస్తామని విద్యార్థులు గ్రామస్థులు అధ్యాపకులు ఏటియం సేవలు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కెనరాబ్యాంక్ అధికారి రవి, విద్యాసంస్థల సెక్రటరీ కదిరి పార్థసారథి, పలువురు అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

## రసాయన ఎరువుల వాడక తగ్గిద్దాం: తహసీల్దార్

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఎరువుల వాడకం తగ్గిద్దాం – నానో ఎరువులను అలవాటు చేసుకుందాం, నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని విస్తృత స్థాయి అవగాహన సదస్సులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం వెలిగండ్ల మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలో రసాయన ఎరువులు వాడకం, నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని మొదలగు అంశాలపై తహసీల్దారు వాసు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాషా, మండల వ్యవసాయ అధికారి శిల్ప అధ్యక్షతన మూడు జట్లుగా మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు విస్తృత స్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దారు వాసు మాట్లాడుతూ యూరియా మన రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని కావలసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి తీసుకోవాలని అదే విధంగా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని ఇతర పంటలు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించారు. ఎం.పి.డి.ఓ బాషా మాట్లాడుతూ అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడాలని విచక్షణ రహితంగా ఎరువులు వాడరాదు అని రైతులకు తెలిపారు. అదే విధంగా వ్యవసాయ అధికారి శిల్ప మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడాలని, ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా వాడకం పెంచాలని ఎరువులకు పెట్టే తగ్గిస్తూ నికర ఆదాయాన్ని పెంచుకోవాలని, అధికంగా ఎరువులను వాడటం వలన సారవంతమైన భూమి సాగుకు పనికి రాకుండా, పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ రైతులకు తలకు మించిన భారంగా అవుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యంఎటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సలోమాన్, ఏఈఓ పుల్లయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, పశుసంవర్ధక సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు మెటీరియల్ అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని చక్రాయపాలెం జడ్పీ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ ను మంగళవారం అందించారు. పదవ తరగతి చదువుచున్న 22 మంది విద్యార్థులకు బయాలజీ ఫారం వారు తయారుచేసిన జీవశాస్త్రం మెటీరియల్ ను పాఠశాల లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న వంకాయలపాటి ప్రమీలా రాణి ఉచితంగా అందజేశారు. దాతను ప్రధానోపాధ్యాయులు కే వీ శ్రీనివాసరావు అభినందించారు. విద్యార్థులు మెటీరియల్ ఉపయోగించుకుని మంచి మార్కులు సాధించాలని ప్రధానోపాధ్యాయులు కే వీ శ్రీనివాస రావు, అధ్యాయుని, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

సూర్య www.suryaa.com



# విద్యాభివృద్ధికి సేవలు అభినందనీయం





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలో అంబవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయు లకు పూర్వవిద్యార్థి సంఘం తరపున మంగళవారం ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసిన హెచ్.యం హనుమంతరావు, ఉపాధ్యా యులు భాస్కర్, రోహిణి, పూర్ణిమలను ప్రధానోపాధ్యా యుడు షరీఫ్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 200 వ్యాయమ రింగ్స్ దాతలు ముప్పాళ్ల తిరిపాలురాజు, బసివి హనుమంతరావు, నరసిం హాచార్యులు అందజేశారు. ఈసందర్భంగా పలు వురు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి విద్యాభి వృద్ధికి బదిలీ అయిన ఉపాధ్యా యులు అందించిన సేవలు అభినందనీ యమని అదేవిధంగా విద్యార్థులకు వ్యాయమ పరికరాలు అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## అన్నదాత పోరులో వైసిపి శ్రేణులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వైయస్‌ఆర్ కాంగ్రెసుపార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహనరెడ్డి పిలుపుమేరకు మంగళవారం కనిగిరిలో నిర్వహించే అన్నదాతపోరు కార్యక్రమానికి మండలకేంద్రమైన సీఎస్ పురం పలుగ్రామాల నుండి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు కనిగిరి తరలి వెళ్లారు. ఈసందర్భంగా స్థానిక మండల వైసిపి కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి ప్రదర్శనగా పలువాహనాల్లో బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రైతులకు పంట గిట్టుబాటు ధర లేక తీవ్రఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా ఎరువుల కొరత తీవ్రంగా ఉన్నట్లు రైతుల సమస్యల పరిష్కారానికి అన్నదాతకు అండగా వైసిపి భరోసా కల్పించేందుకు అన్నదాత పోరు కార్యక్రమానికి భారీగా కనిగిరి తరలివె ళ్తున్నట్లు పలువురు వైసిపి నాయకులు అన్నారు. అన్నదాత పోరు కార్యక్ర మంలో మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, ఉపా ధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వైయస్‌ఆర్ టియుసి జిల్లా అధ్యక్షుడు మితికేల గురవయ్య, ఎంపిటిసిలు మన్నేపల్లిపెద్దన్న, బి.తిరుపతిరెడ్డి, సర్పంచులు రాధాకృష్ణారెడ్డి, ప్రవీణ్, నాయకులు బి.వెంకటయ్య, బసివి శేఖర్, షేక్ గౌస్ బాషా, సిద్దువెంకటరెడ్డి, యం.ఆటేలయ్య, సంగిశెట్టి వాసు, టి.నారాయణ, మధు, రామిరెడ్డి, వెంకటరమణ, పద్మనాభం తదితరులు ఉన్నారు.



## గంగసాని నేతృత్వంలో అన్నదాతపోరుకు నేతలు

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరిలో మంగళవారం జరిగిన అన్నదాత పోరు సభకు వైఎస్‌ఆర్సిపి మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో నేతలతో పాటు శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపుతో గ్రామాల నుంచి భారీగా తరలి వెళ్లారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి నేతృత్వంలో మహిళలు విశేషంగా తరలి రావడం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రైతు సమస్యల పరిష్కా రమే తమ లక్ష్యమని, అన్నదాతకు అండగా సీఎం జగన్ కట్టుబడి ఉన్నారని శ్రేణులు గట్టిగా నినదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు గట్ల విజయ భాస్కర్ రెడ్డి, యాదాల వెంకట సాయి కిరణ్, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గోవిందయ్య, శ్రీరామ్ శ్రీను, సుభాషిని, లక్ష్మి పాల్గొన్నారు.



## యూరియా ఔట్రీచ్ ప్రోగ్రామ్‌పై అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్నీ గ్రామాలలో యూరియా ఔట్రీచ్ ప్రోగ్రామ్‌కి సంబంధించి రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది. మండలాన్ని నాలుగు బృందాలుగా ఏర్పాటుచేసుకుని ఒక టీమ్‌కు తహసీల్దార్, ఒక టీమ్‌కు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఒక టీమ్‌కు వ్యవసాయ అధికారి అలాగే నాల్గవ టీమ్‌కు ఉద్యాన అధికారి టీమ్ హెడ్‌గా ఉండి గ్రామ స్థాయిలో ఉన్న గ్రామ సెక్రటరీ, రెవెన్యూ అధికారి, గ్రామ సహాయకులు గ్రామ స్థాయిలో టీమ్‌గా ఉండి ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిన దని మండల వ్యవసాయ అధికారి యుగంధర రెడ్డి తెలిపారు. రసాయనిక ఎరువులను తగ్గించి నానో ఎరువులను నానో యూరియా, నానో డి.ఎ.పి లాంటి ఎరువుల వాడకాన్ని కూడా అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం నానో ఎరువుల బాటిల్స్ పట్టుకుని రైతులతో గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే రేపు మండల స్థాయిలో అధికారులు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఎల్లుండి రెవెన్యూ డివిజన్ స్థాయిలో అధికారులకు ఆర్డీఓతో సమావేశం జరగనున్నదని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, యం.పి.డి.ఓ సుబ్బారావు, గ్రామాల సెక్రటరీలు, రెవెన్యూ అధికారులు, గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై 11 నుంచి ఏపిటిఎఫ్




కనిగిరి, మేజర్ న్యూస్: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన వారం నిర్వహించనుందని ఈ కార్యక్రమం 2025 సెప్టెంబర్ 11 నుండి 17 వరకు రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో, ప్రతి మండలంలో, ప్రతి జిల్లాలో ఉద్యమరూపంలో జరుగనుందని కావున ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. .మంగళవారం జరిగిన ఏపిటిఎఫ్ జోనల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్‌లు పి. రాజ్ కుమార్, కె శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 4 డీఏ లను తక్షణమే విడుదల చేయాలనీ, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెమో 57 ను తక్షణం అమలు చేయాలని, 30శాతం ఐఆర్ ప్రకటించాలని, ఉపాధ్యాయు లకు రావలసిన అరియర్స్ చెల్లించాలని, యాప్ లు, అసెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కనిగిరి జోన్ నాయకులు హజరత్ రెడ్డి, కె వి సుబ్బయ్య, షేక్ హుస్సేన్, ఇండ్ల ప్రసాద్, జి రామక్రిష్ణ, బి హరిబాబు, యం రాములు, గోపాల కృష్ణ, యన్ వి నారాయణ, దండే శ్రీని వాసులు, కె రామ్మోహన్, పెన్నా వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు, యస్ మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఈ-పంట నమోదు పరిశీలన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె,చింతలపాలెం గ్రామాల్లో మంగళవారం ఈపంట నమోదును మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా కచ్చితంగా వేసిన పంటను నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించిన ఏవో మాట్లాడుతూ నల్లబార్లీ పొగాకును సాగు చేయవద్దని యూరియాను తగిన మోతాదులో వాడాలని అదేవిధంగా భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు ఉపయోగించి రైతులు పెట్టుబడి తగ్గించుకుని అధిక దిగుబడి సాధించా లని ఈపంట నమోదు సెప్టెంబర్ 30వతేదీ వరకు ఉన్నట్లు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో మధుబాబు, ఏఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు షేక్ హాబీబ్ జిలాని, యన్.రమేష్, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



చీరాల, మేజర్‌న్యూస్: చేనేతలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ డిమాండ్ చేశారు. చీరాల రైల్వే స్టేషన్ ఎదురుగా నేత బజారులో గల ఏడి ఆఫీస్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తామని ఏప్రిల్‌లో జీవో ఇచ్చినప్పటికీ నేటి వరకు అమలు జరగలేదు. అందువల్ల ఉచిత కరెంటు వెంటనే అమలు చేయాలని, ఆప్కో సహకార సంఘాలకు ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. అదేవిధంగా నూలు రంగులు చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేయాలని అర్హులైన చేనేత కార్మికులకు నివేశన స్థలాలు ఇచ్చి హౌస్ కం వర్క్ షెడ్డు నిర్మించి ఇవ్వాలని, చేనేత కార్మికులకు నేతన్న నేస్తం కింద 25000 అందజేస్తామని ప్రకటించి నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు అమలు కాకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గద్య బాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎర్రం రాధా, జిల్లా చేతివృత్తుల సమన్వయ కమిటీ కార్యదర్శి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.




## పాస్టర్లకు నూతన వస్త్రాలు పంపిణీ

పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని ముప్పవరం గ్రామం లో పాస్టర్ పాలపర్తి చిన్నరావు రాజేశ్వరి కుమార్తె వేల్పుల దయామని దావీదు ల కుమారుడు ఆనంద్ పాల్ పుట్టినరోజు, నూతన వస్త్ర బహుకరణ, కార్యక్రమంలో సంతనూతలపాడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పసుమర్తి సుధాకర్ ( పి ఎస్ ఆర్) పాల్గొని ఆనంద్ పాల్ ను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పాస్టర్స్ అందరికీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పసుమర్తి సుధాకర్ నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమం లో పాస్టర్లు పౌలేస్ , రావినూతల డేవిడ్, హరిబాబు , సురేష్ , లాజర్ , సుబ్బారావు , విజయ్ (అద్దంకి ) నూనె బాబురావు , చీమకుర్తి మండలం సంద్రపాడు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు యాక్ట్ 30 అమలు: ఎస్ఐ



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 1 నుంచి నెల ఆఖరి వరకు పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంటుంది కావున ప్రజలు జాగ్రత్తగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగరాజు తెలియజేశారు. 30 యాక్ట్ అమలులో ఉన్నప్పుడు బహిరంగ సభలు జరపడం, నిరసన మరియు ర్యాలీలు చేపట్టడం, ధర్నాలు నిర్వహించడం, ఇటువంటివి ఏవి కూడా జరపటం చట్టరీత్యా నేరమని, అనుమతులు లేకుండా అనవసర రాద్ధాంతాలకు దారి తీసే విధంగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే చట్టపరంగా కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కావున ప్రాముఖ్యంగా రాజకీయ పార్టీలు సంబంధించిన నాయకులు కార్యకర్తలు అలాగే కార్యక్రమాలలో పిలుపుమేరకు వచ్చి పాల్గొనే ప్రజలు అప్రమత్తంగా ఉండి, జాగ్రత్తలు తీసుకోకపోతే కఠిన చర్యలకు బాధ్యులవుతారని సూచించారు. ఒకవేళ ఏదైనా కార్యక్రమాలు చేపట్టాలి అనే ఉద్దేశం ఉంటే తప్పక పోలీసుల అనుమతి తీసుకున్న తర్వాతే నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు.



## రైతు వ్యతిరేక ప్రభుత్వమిది

### వైఎస్సార్సీపీ అన్నదాత పోరు

మార్కాపురం, మేజర్‌న్యూస్: రైతాంగానికి అత్యంత ప్రధాన ఎరువుల్లో ఒకటయిన యూరియా కొరతతో రాష్ట్రంలోని రైతులు సతమతమవుతున్నారని, అన్నదాతల ఆందోళనను ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా మొద్దు నిద్రతో ఉందని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కె.పి.నాగార్జున రెడ్డి అన్నారు. మార్కాపురం డివిజన్ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌పై నిరసనగా మార్కాపురం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ముందుగా గడియార స్తంబం సెంటర్ నందు ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం కోర్ట్ సెంటర్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడి నుంచి ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని వైఎస్సార్సీపీ శ్రేణులు, రైతులు ర్యాలీని కొనసాగించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్‌కు వినతిపత్రం సమర్పించారు.

## విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

### సెల్‌కు ఛార్జింగ్ పెడుతుండగా విద్యుత్ షాక్‌కు గురైన మరో మహిళ

### రెండు నెలల నుంచి సిబ్బందికి సమస్యలు తెలియజేస్తున్న పరిష్కరించిన దాఖలాల్లేవు

### విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని ఆరోపిస్తున్న మృతుని బంధువులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసు కుంది. ఆ గ్రామానికి చెందిన నంబూరి పెద్ద జక్రయ్య విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుని బంధువుల కథనం మేరకు నీళ్లు పట్టేందుకు తమ ఇంటిలో గల మోటారుకు ప్లాస్టిక్ పైపు తొడుగుతుండగా షాక్కు గురై మృతి చెందాడు. గత రెండు నెలల నుండి కాలనీలోని గోడలకు విద్యుత్ శాఖ వస్తుందని సిబ్బందికి తెలియజేసిన నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామ స్తులంటున్నారు. ఇటీవల ఆ కాలనీకి చెందిన నంబూరి జార్జి ఇంటిలోనే గృహ ఉపకారణాలన్నీ షాక్ గురై కాలి పోయాయి. ఇళ్లలోనికి గోడలకు విద్యుత్ సరఫరా రావడంతో కాలనీ వాసులు భయాందోళనకు గురైవిద్యుత్ సిబ్బందికి తెలియ జేసిన నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్తులంటున్నారు నంబూరి కోటమ్మ అనే మహిళ ఫోను ఛార్జింగ్ పెడుతుండగా సాగుగురై హాస్పిటల్‌లో చికిత్స పొందు తుంది. ఈ విధంగా పదులు సంఖ్యలో జరిగినప్పటికీ సమస్యను విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని కాలనీవాసులు అంటున్నారు సకా లంలో స్పందించినట్లయితే ఈ విధంగా జరిగి ఉండేది కాదని అంటున్నారు.

## శింగన్న పాలెం సొసైటీకి అధికంగా ఎరువులు కేటాయించాలి



ముండ్లమూరు, మేజర్ న్యూస్: సింగన్నపాలెం ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘంకు అధికంగా ఎరువు లను కేటాయించాలని పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యను సింగన్నపాలెం సొసైటీ అధ్యక్షులు కోయి శివరామకృష్ణ కోరారు. సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌ను సొసైటీ అధ్యక్షులు శివరామకృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సొసైటీ పరిధిలోనే పోలవరం శంకరాపురం సింగన్నపాలెం మేజర్ పంచాయతీలని అధికంగా ఎరువులు కేటాయించాలని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా సోసైటీ పరిధిలోని రైతుల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు అనంతరం సొసైటీ చైర్మన్ సీతారామయ్యను శివరామకృష్ణ పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రైతుల అవస్థలు కూటమి ప్రభుత్వానికి పట్టదా ?

### – వైసీపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు రోడ్లమీదకు వస్తున్నా కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం బాధాకరమని దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైకాపా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ నివాసం వద్ద నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులు ,వైసీపి శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ యూరియా బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి అందరికి సరఫరా చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పంటల బీమాను పునఃరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, పరిశీలకులు కె.ఆదెన్న, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి, పట్టణ వైకాపా అధ్యక్షులు ఎస్‌వి గోవర్ధన్‌రెడ్డి, జడ్పిటీసిలు ఎమ్.కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, చప్పిడి సుబ్బయ్య, రైతు వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైఎం ప్రసాద్ రెడ్డి, ఎంపీపీలు గాయం సావిత్రి, గంగసాని లక్ష్మి, మూడమంచు వెంకటేశ్వర్లు ,పార్టీ అధ్యక్షులు జి.హుస్సేన్‌రెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు తమ్మనేని సుజాత, రామనబోయిన ప్రశాంతిశ్రీనివాస్, నాయకులు ఇర్లా వీరాంజనేయులు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, భువనగిరి వెంకటయ్య, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, జి.ఆదినారాయణ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకి యూరియా అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతి: కరణం వెంకటేష్



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎరువుల బ్లాక్ మార్కెట్ అమ్మకాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతన్నకు అండగా అన్నదాత పోరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు, బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున పాల్గొన్నారు. తొలుత చీరాల పట్టణ పరిధిలోని ముక్కోణం పార్క్ సెంటర్ నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం ర్యాలీగా చీరాల ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డివో చంద్రశేఖర్ నాయుడుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజక వర్గం పరిధిలో ఉన్న వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

## రైతు పోరుకు మార్టూరు వైసీపీ నేతలు



మార్టూరు, మేజర్‌న్యూస్: చీరాలలో జరిగిన రైతు పోరు కార్యక్రమానికి రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన విభాగం కార్యదర్శి ఉప్పలపాటి అనిల్ ఆధ్వర్యంలో మార్టూరు వైఎస్ఆర్సిపి నాయకులు వైయస్సార్సిపి మండల ఉపాధ్యక్షుడు ఖాదర్బాషా, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు అట్లూరి వెంకయ్య, మైల నాగేశ్వరరావు, తమ్ములూరి సురేష్, రావెళ్ల అంజిబాబు, బీసీ సెల్ నాయకులు మార్కండేయులు, తదితర నాయకులు తరలి వెళ్లారు.



## రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీడీవో కార్యాల యంలో మంగళవారం అధిక రసాయనిక ఎరువుల వాడకం, వాటి దుష్ప్రభావాలపై హనుమంతునిపాడు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో రైతులకు మంగళవారం అవగాహన సమావేశాలు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు అయిన మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి మంచికంటి రంగ సుబ్బరాయుడు, తాసిల్దార్ షేక్ నాగుల్ మీరా, వ్యవసాయ అధికారి వనమా రవికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి గోపికృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సెక్రటరీ, గ్రామ రెవెన్యూ అధికారి, రైతు సేవ కేంద్ర సిబ్బంది తో కలిసి నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించుకుంటూ వీలైనంతవరకు రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులతో భర్తీ చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఎరువులు సరిపడా అందుబాటులో ఉన్నాయి కాబట్టి రైతులు కంగారు పడి ముందస్తుగా ఎరువులను కొనుగోలు చేయవద్దు అని సూచించారు. అలాగే ఈ సంవత్సరం నల్ల బర్లి పొగాకు ఎట్టి పరిస్థితులలో కూడా సాగు చేయకూడదు అని తెలియజేశారు. ప్రైవేటు కంపెనీల నుండి ఖచ్చితమైన అగ్రిమెంట్ ఉంటేనే రైతులు తెల్ల బర్లీ పొగాకు సాగు చేసుకోవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఈ విషయాలను రైతులు తప్పక పాటించాలని తెలియజేశారు. ఈ గ్రామస్థాయి సమావేశాలలో పలు గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## యూరియా అవుట్ రీచ్, నల్ల బర్లీ పొగాకు సాగు నిషేధంపై రైతులకు అవగాహన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు, మైనంపాడు గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా అవుట్ రీచ్ కార్యక్రమము నిర్వహించారు. ఈ యూరియా అవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్ బాబు రైతులతో మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి, జీవన ఎరువులను, పచ్చిరొట్ట పైర్లు వాడినట్లయితే భూమి, నీటి కాలుష్యం, మానవ ఆరోగ్యంపై దుష్ప్రభావాలు తగ్గించగలమని తెలిపారు. అదేవిధంగా భూసార పరీక్ష ఫలితాల సిఫారసు ఆధారంగా ఎరువులు వాడినట్లయితే పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా భూమి, నీటి కాలుష్యాలను నియంత్రించగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల వ్యవసాయ అధికారిణి పి.పావని రైతులతో మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్లో సాగు చేయబోయే పంటలకు అనుగుణంగా రైతు సేవా కేంద్రాలలో కూడా ఎరువులు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎస్. పుల్లయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్.వెంకటరావు, కే.వి.సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు మైన హరికృష్ణ, గ్రామల రెవెన్యూ అధికారులు ఆదిరెడ్డి, మధు, పంచాయితీ కార్యదర్శులు ఆవులయ్య, రవికుమార్, మహిళా పోలీస్ మౌనిక, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జగన్‌కు ఏపి క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వాలి

### – కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ ఎద్దేవా

కొండేపి, మేజర్‌న్యూస్: మంగళవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలలో కూటమి ప్రభుత్వం నిలిపిన అభ్యర్థికి వైసిపి ఎంపీలకు జగన్ మోహన్ రెడ్డి ఓటు వేయమని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని కొండేపి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఒక ప్రకటనలో అన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలను హరించివేసి కాంగ్రెస్ కు బద్ధ శత్రువైన బీజేపీకి మద్దతు తెలపడంతెలుగువాడైనా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలపకపోవడం హేయమైన చర్యని కావున ముఖ్యమంత్రి చంద్రబాబు తన మంత్రివర్గంలో జగన్మోహన్ రెడ్డి కి స్థానం కల్పించాలని సతీష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టేసారని దీనికి బిజెపి వైసిపి టిడిపి జనసేన బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ ఇన్ని దుష్టశక్తులతో పోరాడుతుందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# యువకుడి ప్రాణం పోసిన ఆస్టర్ రమేష్ వైద్య బృందం

**– ఒంగోలులో హాస్పటిల్‌లో అత్యాధునిక 'ఎకమో' శస్త్రచికిత్స విజయవంతం –**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : చావుబతుకులు మధ్య ఒంగోలు ఆస్టర్ రమేష్ హాస్పటిల్‌లోకి వచ్చిన ఓ యువకుడి ప్రాణాలను వైద్య బృందం కాపాడింది. అత్యాధునిక అరుదైన ఎకమో శస్త్ర చికిత్సను విజయవంతం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్య బృంద పూర్తి వివరాలను వెల్లడించారు. 27 ఏళ్ల గిద్దలూరు యువకుడి ప్రాణాలను కాపాడారు. ఈ యువకుడు హఠాత్తుగా తీవ్ర ఆయాసం, అపస్మారక స్థితిలో ఆసుపత్రికి తీసుకురాగా, ఎమర్జెన్సీ వార్డులో కార్డియాక్ అరెస్టుకు గురయ్యాడు. వైద్య బృందం తక్షణమే క్లిష్టమైన చికిత్స అందించి ప్రాణహానిని నివారించింది. ప్రాథమిక పరీక్షల్లో యువకుడికి అరుదైన పల్మనరీ ఎంబాలిజం (ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టడం) ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఊపిరితిత్తులు మరియు కిడ్నీల పనితీరు పూర్తిగా స్తంభించడంతో, అత్యంత అధునాతనమైన ఎకమో చికిత్సను అందించారు. ఈ చికిత్స సాధారణంగా భారతదేశంలో కొన్ని పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుంది.పది రోజులు ఎకమో చికిత్స తర్వాత రోగి పరిస్థితి మెరుగై, ప్రాణాపాయ స్థితి నుండి పూర్తి ఆరోగ్యవంతుడిగా కోలుకుని, ఆగస్టు 23, 2025న ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యాడు. హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. వంశీకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి అత్యాధునిక చికిత్సలు గతంలో పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుందని ప్రకాశం జిల్లా స్థాయిలో ఈ సౌకర్యాన్ని మొదటిసారిగా అందించడం మా వైద్య బృందానికి గర్వకారణమన్నారు. వివిధ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్యులు సమన్వయంతో కృషి చేసి ఈ విజయాన్ని సాధించారని తెలియచేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నల్లూరి నితిన్ మాట్లాడుతూ ఎకమో వంటి అత్యాధునిక చికిత్సను ప్రకాశం జిల్లా స్థాయిలో అందించడం మా వైద్య బృందం అంకితభావం, నైపుణ్యానికి నిదర్శనం. రోగులకు సౌకర్యవంతమైన, 24/7 అందుబాటులో ఉండే వైద్య సేవలను అందించడం మా లక్ష్యం అన్నారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ రమేష్ పోతినేని మాట్లాడుతూ మా వైద్య బృందం అసాధారణ నైపుణ్యం, అంకితభావం, సమన్వయంతో ఎకమో వంటి అత్యాధునిక చికిత్సను విజయవంతంగా అందించింది. అత్యాధునిక సాంకేతికత, అధునాతన వైద్య పరికరాల లభ్యత, అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉండటంతో ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన మెడికల్ సూపరింటెండెంట్, సీనియర్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం. వంశీకృష్ణ, గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ పి.జె. సందీప్, డాక్టర్ ఎస్. శ్రీధర్ రెడ్డి, డాక్టర్ జహంగీర్ సుల్తాన్, ఎమర్జెన్సీ ఫిజీషియన్తో కూడిన క్రిటికల్ కేర్ వైద్య బృందాన్ని అభినందించారు.

# ప్రజా పోరాటాల ద్వారానే సమాజ మార్పు సాధ్యం



## సీతారాం ఏచూరి వర్ధంతిలో నేతలు ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: సామ్రాజ్యవాదుల కోసం పెట్టుబడి దారుల ప్రయోజనం కోసం భారత ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న నిరంకుశ పాలకులపై ప్రజలు తిరుగుబాటు చేయాలని, అప్పుడే ప్రజలు కోరుకునే ప్రజాస్వామ్య సమాజం ఏర్పడుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం సుందరయ్య భవన్‌లో సిపిఎం పూర్వ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమవర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వర్తమాన రాజకీయ పరిస్థితులు – సిపిఎం వైఖరి అంశంపై పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో రమాదేవి మాట్లాడుతూ ప్రపంచంలో, పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా తొలితరం నవరత్నాలుగా ఉన్న కమ్యూనిస్ట్ నేతలు అందించిన స్ఫూర్తితో భారదేశం మార్క్సిస్టు ఉద్యమ నిర్మాణానికి ఏచూరి కీలక భూమిక పోషించారని గుర్తుచేశారు. మార్క్సిజం లేకుండా సమానత్వం సాధించలేమని, మార్క్సిజం ద్వారానే సాధ్యం అని, అప్పుడే ఏచూరికి అందించే ఘన నివాళి అని ఆమె ప్రకటించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పూలతో ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి ఎస్‌కె మాబు, కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు నగర నాయకులు జి.రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు



పంగులూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయంలో సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు అధిక దిగుబడులు సాధించ వచ్చు అని మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కొండమంజు లూరు, కోటపాడు గ్రామాల్లో సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని, పంట నమోదు వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. పొలం కౌలుకు తీసుకుని రైతు తప్పనిసరిగా కౌలు కార్డులు పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో పాక్స్ ప్రెసిడెంట్ రావుల సింగరకొండ, నాయకులు గడ్డం నాగేశ్వరావు , వ్యవసాయ సహాయకులు పవిత్ర, రోజి , రైతులు పాల్గొన్నారు.

# గొట్టిపాటి లక్ష్మీ చొరవతో ఎన్ఎస్‌పి కాలువలకు మహర్దశ

**– పూడికతీత పనులకు శ్రీకారం –**




దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చొరవతో ఎంఎస్‌పి కాలువకు మహర్దశ పట్టింది. మండలంలోని వేంపాడు నుండి పోలవరం ఎన్.ఎస్.పి కాలువకు మారమ్మత్ పనులకు శ్రీకారం చుట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కాలువల్లో చల్లచట్లతోటి పెరిగి చిట్టాడవి ని తలపిస్తూ విధంగా ఉండేవి. అరా కొరగా వచ్చిన నీళ్లతో ముందుకు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఆ సమస్యను రైతులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆమె స్పందించారు డాక్టర్ లక్ష్మి సొంత నిధులతో కాలువమారమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు మూడు కిలోమీటర్లు మేర కాల్వలోని చిల్ల చెట్లను, కట్ల పై ఉన్న తెల్లచెట్లను తొలగించారు కొంతమేర కాలవలోని పూడికను జెసిబి సాయంతో తొలగించారు సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి కాలవమరమత్తు పనులు చేయిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## రసాయన ఎరువులు తగ్గించి జీవన ఎరువులు వాడుకుందాం




పామూరు, మేజర్‌న్యూస్: రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవన ఎరువులు వాడి పర్యావరణాన్ని కాపాడుకోవాలి అని మండల వ్యవసాయాధికారి అబ్రహం లింకన్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని వగ్గంపల్లి గ్రామ సచివాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నల్లబర్లి పొగాకు సాగు నిషేధించాలని, నానో ఎరువుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. విచక్షణారహితంగా రసాయన ఎరువులు వాడటం వల్ల సారవంతమైన భూమి సాగుకు పనికిరాకుండా పోతుందని పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, వీఆర్వో బి. కుమార్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మనీషా, మహిళా పోలీస్ విజయలక్ష్మి, గ్రామ టిడిపి అధ్యక్షుడు బైరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి చేసే కృషి ప్రజలను చైతన్య పదంలోకి తీసుకెళుతుంది

**ఏ.ఎం.సి.,మాజీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి**

**చీమకుర్తిలో ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు "గరికపాటి"కి ఘన నివాళులు**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రజానాట్యమండలి చేసే కృషి ప్రజలను చైతన్య పదములోకి ముందుకు తీసుకెళుతుందని, ప్రజానాట్యమండలికి ఏఎంసీ మాజీ చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్.మారం వెంకారెడ్డి అభినందనలు తెలియజేశారు. ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు కళాతపస్వి "డాక్టర్ గరికపాటి రాజారావు" 62వవర్ధంతి సందర్భంగా కళల దినోత్సవంగా ప్రజా నాట్యమండలి రాష్ట్రవ్యాప్తంగా జరుపుతుంది. అందులో భాగంగా చీమకుర్తిలోని ఎమ్మెస్సార్ కాలేజీ సెంటర్లో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో "దేశభక్తి చాటుదాయిపాటల ఆలాపన" కార్యక్రమాన్ని ప్రజానాట్యమండలి ప్రకాశం జిల్లా కార్యదర్శి పొత్తూరి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత డాక్టర్ గరికపాటి రాజారావు చిత్రపటానికి ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్, జిల్లా సీనియర్ గాయకులు ఉబ్బ కోటేశ్వరరావు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కష్టజీవుల వెంట ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తూ మా ఆట మా పాట ప్రజల చైతన్యవంతం చేయడం కోసం గరికపాటి రాజారావు గారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతుంది అని అన్నారు. చీమకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ కౌత్రపు రాఘవరావు మాట్లాడుతూ గరికపాటి రాజారావు ఆశయాలకి అనుగుణంగా ప్రజానాట్యమండలి నడుస్తుంది. ఇటువంటి కలలను ప్రోత్సహించడంలో మేము ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొండారెడ్డి, కార్యదర్శి బెజవాడ శ్రీనివాసరావు, తొట్టెంపూడి రామారావు, ప్రజానాట్యమండలి జిల్లా గాయకులు రాజా రమేష్, సుజాత, యశోద, ఇంద్రజ్యోతి, తదితరులు పాల్గొని దేశభక్తి అభ్యుదయ మతసామరస్య గీతాలు ఆలపించారు.

## సీతారాంకు ఘన నివాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సిపిఎం చీమకుర్తి మండలం కమిటీ ఆధ్వర్యంలో పంగులూరి కృష్ణయ్య భవన్లో మంగళవారం సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరీ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బెజవాడ శ్రీను, పొత్తూరి సురేష్,తొట్టెంపూడి రామారావు శీలం ఆదినారాయణ పులి ఓబులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు